అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
మంగళవారం 04 మార్చి 2025 పేజీలు : 04

కొత్త బడ్జెట్... రాష్ట్ర ఉజ్వల భవిష్యత్

- నదులు అనుసంధానం జరుగితే దేశంలోనే రాష్ట్రం నెంబర్ వన్ అవుతుంది
- ప్రజల ఆకాంక్షల మేరకు కూటమి ప్రభుత్వం ముందుకు అడుగులేస్తోంది
- అసెంబ్లీలో ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు వెల్లడి

అసెంబ్లీలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు

అనంతపురం, మార్చి 3, ప్రభాతవార్త బ్యూరో

రాష్ట్ర ఉజ్వల భవిష్యత్తుకు ఈ బడ్జెట్ దోహదపడుతుందని ప్రభుత్వ విప్, రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు అభిప్రాయపడ్డారు. రాష్ట్ర బడ్జెట్ సమావేశాల్లో భాగంగా సోమవారం అసెంబ్లీలో బడ్జెట్ పై ఆయన ప్రసంగించారు. కూటమి ప్రభుత్వంపై ప్రజల ఆశలు, ఆకాంక్షలు నెరవేర్చేలా బడ్జెట్ రూపకల్పన జరిగిందని విశ్వాసం వ్యక్తపరిచారు. పూర్తి స్థాయి బడ్జెట్ లో సంక్షేమం, అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వటంతో పాటు ఆర్థిక బలోపేతానికి ఎంతగానో ప్రయోజనం చేకూర్చుతోందన్నారు. కష్ట కాలంలో ఉన్నప్పుడే దేవుడు గుర్తుకు వస్తారన్నట్లుగా... జగన్ పాలనలో రాష్ట్రం చిన్నాభిన్నమైపోవడంతో ప్రజలకు చంద్రబాబు గుర్తుకు రావడం జరిగిందన్నారు. ఈ సంక్లిష్ట సమయంలో ఆయన అయితేనే రాష్ట్రాన్ని తిరిగి చక్కదిద్ది గాడిలో పెట్టగలరని ప్రజలు విశ్వసించారన్నారు. ప్రజాభీష్టం మేరకు కూటమి ప్రభుత్వం అన్ని రంగాలకు ప్రాదాన్యత నిస్తూ వెంటిలేటర్ పై ఉన్న రాష్ట్రాన్ని జనరల్ వార్డుకు తీసుకురావడం జరుగుతోందన్నారు. రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ రూ.3.22 లక్షల కోట్లతో సంపూర్ణ బడ్జెట్ ప్రవేశపెట్టినప్పటి నుండి రాష్ట్ర వ్యాప్తంగా మీడియాలో, పత్రికల్లో, ప్రజల్లో జరుగుతున్న విస్తృత చర్చనే ఈ బడ్జెట్ ప్రజామోదం పొందిందని రుజువు చేస్తోందన్నారు. ప్రజలకు చంద్రబాబు పాలనపై విశ్వాసం పెంచిందన్నారు. 1995, 2014లో రాష్ట్రంలో ఉన్న క్లిష్ట పరిస్థితుల్లో అధికారం చేపట్టిన చంద్రబాబు తనకున్న పాలన అనుభవంతో రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా తీసుకెళ్లారన్నారు. అదే పరిస్థితి నేడు జగన్ పాలన తరువాత రాష్ట్రంలో ఎదురైతే 2024లో మరోసారి ఆ అనుభవశాలినే ప్రజలు ఏరికోరి ఎన్నుకొన్నారన్నారు. రాష్ట్ర విభజనతో తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులు, విద్యుత్ సంక్షోభం, రాజధాని సమస్య, ఇతరత్రా అనేక సమస్యలతో కొట్టుమిట్టాడుతున్న రాష్ట్రాన్ని 2014 తరువాత ఐదేళ్ల పాలనలో ఓ గాడికి తీసుకువచారన్నారు. రాష్ట్రాభివృద్ధికి 201419లో చంద్రబాబు బలమైన పునాధులు వేయడంతోనే... తరువాతి ఐదేళ్ళలో జగన్ ఎంత విధ్వంసం సృష్టించినా, అరాచక, దోపిడీ పర్వానికి పాల్పడినా తట్టుకోగలిగిందన్నారు. నిజం చెప్పాలంటే... కరోనా కంటే అత్యంత ప్రమాదకరమైన జబ్బు జగన్ పాలనలో ప్రజలకు ఎదురైందన్నారు. అభివృద్ధిలో రాష్ట్రాన్ని పదేళ్లు వెనక్కు నెట్టినా, లక్షల కోట్ల అప్పుతో తీవ్రమైన ఆర్థిక సంక్షోభంలో కి రాష్ట్రాన్ని తీసుకెళ్లినా దేశ ప్రధాని మోదీ సహకారం, చంద్రబాబు నాయకత్వం, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ ల ఆధ్వర్యంలో రాష్ట్రంలో అందమైన రాజధాని నిర్మాణంతో పాటు రాష్ట్ర భవిష్యత్తు ను మార్చే పోలవరం సాగునీటి ప్రాజెక్టు పూర్తి చేసుకునే దిశగా వేగంగా అడుగులు పడుతున్నాయన్నారు. రాష్ట్ర దిశ, దశను మార్చే నదుల అనుసంధానం ప్రక్రియ పూర్తియితే దేశంలోనే అధివృద్ధి చెందిన రాష్ట్రంగా నవ్యాంధ్రప్రదేశ్ పేరు ప్రఖ్యాతులు అందుకొంటుందని కాలవ ఆశాభావం వ్యక్తపరిచారు.

డా.బిఆర్.అంబేద్కర్ గురుకులాల్లో
వేధిస్తున్న సిబ్బంది కొరత...!

- 10 ప్రిన్సిపాల్, 11 టీచింగ్, 44 నాన్ టీచింగ్ పోస్టులు ఖాళీ
- పనిచేస్తున్న ఉద్యోగులపై పెరిగిన పనిభారం
- తెలిసినా పట్టించుకోని రాష్ట్ర ఉన్నతాధికారులు

అనంతపురం న్యూటౌన్, మార్చి 3 ప్రభాతవార్త

పేద విద్యార్థులకు ఉచితంగా ఉన్నత విద్యను అందించాలనే లక్ష్యంతో ఏర్పాటైన డా.బిఆర్. అంబేద్కర్-సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలల్లో సిబ్బంది కొరత తీవ్రంగా వేధిస్తుంది. ఉన్నతాధికారులు ఏళ్ల తరబడి ఖాళీ పోస్టులను భర్తీ చేయకపోవడంతో ప్రస్తుతం పనిచేస్తున్న ఉద్యోగులపై తీవ్ర పనిభారం పెరిగింది.

ఉమ్మడి అనంతపురం జిల్లాలో 16 డా.బిఆర్.అంబేద్కర్-సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలున్నాయి. ఇందులో 5వ తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు వేలాది మంది విద్యార్థులు అక్కడే వసతి పొందుతూ చదువుతున్నారు. అంతే కాకుండా కాళసముద్రం, ఉరవకొండ, అమరాపురం, బి.పప్పూరు, గుత్తి, కురుగుంట జూనియర్ కళాశాల, రొళ్ల, హిందూపురం బాయ్స్, మలగూరు, కణేకల్లు గురుకుల పాఠశాలలకు రెగ్యులర్ ప్రిన్సిపాల్స్ లేకపోవడంతో అక్కడే పనిచేస్తున్న సీనియర్ టీచర్లకు ఇన్‌ఛార్జ్ ప్రిన్సిపాల్‌గా బాధ్యతలు అప్పగించారు. ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్‌గా వెళ్లిన టీచర్ స్థానంలో తాత్కాలికంగా టీచర్‌ను తీసుకొని వారితో బోధన చేయిస్తున్నారు. అంతే కాకుండా టీజీటీ-2, పీడీ-1, పీఈటీ-2, లైబ్రేరియన్-6 పోస్టులు కూడా ఖాళీగా ఉన్నాయి. దీంతో పాటు సూపరింటెండెంట్-8, సీనియర్ అసిస్టెంట్-11, జెఏసిటి-12, రికార్డు అసిస్టెంట్-3, ల్యాబ్ అటెండర్-3, పీసీఈ-5 పోస్టులు మొత్తం 44 నాన్ టీచింగ్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఉన్నతాధికారులు ఏళ్ల తరబడి ప్రిన్సిపాల్, నాన్ టీచింగ్ పోస్టులను భర్తీ చేయకపోవడంతో ప్రస్తుతం పనిచేస్తున్న ఉద్యోగులపై తీవ్ర పనిభారం పెరిగింది. ఖాళీ పోస్టులను భర్తీ చేయాలని గత డీసీవోలు రాష్ట్ర ఉన్నతాధికారులకు పలు మార్లు లెటర్లు రాసినప్పటికీ...అక్కడ నుంచి ఎలాంటి స్పందన రాలేదని తెలిసింది. రాష్ట్ర ఉన్నతాధికారులు ఉమ్మడి జిల్లాలోని గురుకుల పాఠశాలలను తనిఖీలు చేయడానికి వచ్చినప్పుడు కూడా పలువురు ఉద్యోగులు ఖాళీ పోస్టుల విషయాన్ని వారి దృష్టికి తీసుకెళ్లినప్పటికీ ఏమాత్రం పట్టించుకోవడం లేదని పలువురు ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీంతో ఉద్యోగులు చేసేదేమి లేక కుటుంబ పోషణ కోసం పని ఒత్తిడిని భరిస్తూ విధులు నిర్వర్తిస్తున్నారు. కనీసం ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధికారులు స్పందించి ఖాళీగా ఉన్న ప్రిన్సిపాల్, టీచింగ్, నాన్ టీచింగ్ పోస్టులను భర్తీ చేయాలని పలువురు ఉద్యోగులు కోరుతున్నారు. అయితే దీనిపై ఉన్నతాధికారులు ఏ విధంగా స్పందిస్తారన్నది వేచి చూడాల్సిందే.

ఖాళీ పోస్టుల విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తాం : డీసీవో కె.జయలక్ష్మి

ఉమ్మడి అనంతపురం జిల్లాలో 16 డా.బిఆర్.అంబేద్కర్-సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలున్నాయి. అందులో ఆరు పాఠశాలలకు మాత్రమే రెగ్యులర్ ప్రిన్సిపాల్స్ ఉన్నారు. మిగిలిన పది పాఠశాలలకు ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్స్ ఉన్నారు. 44 నాన్ టీచింగ్ పోస్టులతో పాటు టీజీటీ-2, పీడీ-1,పీఈటీ-2, లైబ్రేరియన్-6 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఖాళీ పోస్టుల విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి త్వరలోనే భర్తీ చేయడానికి చర్యలు తీసుకుంటాం.

శ్రీరామ కృష్ణయ్య రాయలసీమకు మరో సర్ ఆర్థర్ కాటన్ లాంటివారు

- హంద్రీనీవా, వెలుగొండ, గాలేరు నగరి పూర్తి చేయాలి
- కే రామకృష్ణ, డాక్టర్ శైలజనాథ్ వెల్లడి

దివంగత నీటిపారుదల నిపుణులు శ్రీరామకృష్ణయ్య విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న నేతలు

అనంతపురం, మార్చి 3, ప్రభాతవార్త బ్యూరో

దివంగత నీటిపారుదల నిపుణులు శ్రీరామ్ కృష్ణయ్య రాయలసీమ జిల్లాలకు మరో కాటన్ దొర లాంటి వారిని, శ్రీరామ కృష్ణయ్య ఆలోచనలు, ఆశయాలు నెరవేరెందుకు హంద్రనీవా పథకం, వెలుగొండ, గాలేరు నగరి ప్రాజెక్టులను పాలక ప్రభుత్వం పూర్తి చేసి రైతుల జీవితాల్లో ఆనందం నింపాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కే రామకృష్ణ, మాజీ మంత్రి డాక్టర్ శైలజనాథ్ విజ్ఞప్తి చేశారు. శ్రీరామ కృష్ణయ్య జయంతిని పురస్కరించుకొని సోమవారం స్థానిక జిల్లా ఎస్పీ బంగ్లా సమీపంలో ఉన్న శ్రీరామకృష్ణయ్య విగ్రహం వద్ద విగ్రహం వద్ద నేతలు, అభిమానులు నివాళులర్పించారు. రాయలసీమ జన సంఘం, శ్రీ రామకృష్ణయ్య స్మారక సంస్థ సంయుక్తంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో రాయలసీమ జన సంఘం అధ్యక్షులు డాక్టర్ సాకే శైలజనాథ్, కార్యదర్శి 100 టీఎంసీల రామాంజనేయులు, శ్రీ రామకృష్ణయ్య స్మారక సమితి అధ్యక్షుడు అయిన సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కే రామకృష్ణ, సిపిఐ నేతలు జగదీష్, జాఫర్, రాజారెడ్డి, నారాయణస్వామి, మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.. ఈ సందర్భంగా రాయలసీమ జనసంఘ అధ్యక్షులు, మాజీ మంత్రి డాక్టర్ శైలజనాథ్ మాట్లాడుతూ రాయలసీమ కరువు పరిస్థితులను కల్లారా చూసిన శ్రీరామ కృష్ణయ్య చలించిపోయి రాయలసీమ బాగుకోసం జలవనులను ఎలా వినియోగించుకోవాలని పుస్తకాలు రాశారని గుర్తు చేశారు. తెలుగు గంగ ప్రాజెక్టులో పనిచేస్తూ రాయలసీమ అభివృద్ధికి కృషి చేశారన్నారు. హెచ్ ఎన్ ఎస్ ఎస్, తెలుగు గంగ, వెలుగొండ ప్రాజెక్టులకు రూపకల్పని చేశారన్నారు. శ్రీ రామకృష్ణ సేవలు మరువలేని మరువలేను అని, ఆయన ఆశలను, ఆలోచనలను అమలులోకి తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. శ్రీరామ కృష్ణయ్య స్మారక సమితి అధ్యక్షుడు ,సిపిఐ నేత కె.రామ కృష్ణ మాట్లాడుతూ హెచ్ ఎన్ ఎస్ ఎస్, వెలుగొండ ప్రాజెక్టులు శ్రీరామకృష్ణయ్య ఆలోచనల మేరకు వెలుగులోకి వచ్చాయని, ఇప్పటికీ హంద్రనీవా పూర్తి కాలేదని చెప్పారు. హంద్రనీవా పథకాన్ని వెడల్పు చేసి రోజు ఒక టీఎంసీ నీళ్లు పారే విధంగా చర్యలు తీసుకోవాలని, ఇందుకు అవసరమైన నిధులను ప్రభుత్వం కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు. రాయలసీమ జన సంఘం కార్యదర్శి 100 టీఎంసీల రామాంజనేయులు మాట్లాడుతూ శ్రీ రామకృష్ణయ్య ఆశయాలను కొనసాగిస్తామని, మాజీ ఎంపీ ధరూర్ పుల్లయ్య ఆరోగ్యం సరిగా లేక ఈ కార్యక్రమం రాలేకపోయారని, అధికారపక్షం, ప్రతిపక్షం చొరవ తీసుకొని రాయలసీమ అభివృద్ధికి శ్రీరామ కృష్ణయ్య చేసిన ప్రతిపాదనలను అమలులోకి తీసుకురావాలని విజ్ఞప్తి చేసినట్లు ఆయన తెలియజేశారు.

ప్రజా సమస్యల పరిష్కార వేదిక అర్జీలను నాణ్యతగా పరిష్కరించాలి

- వాట్సాప్ గవర్నెన్సెపై విస్తృతంగా అవగాహన కల్పించాలి - జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్

అర్జీలను స్వీకరిస్తున్న జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్

అనంతపురం కలెక్టరేట్, మార్చి 3 ప్రభాతవార్త

అనంతపురం కలెక్టరేట్‌లోని రెవెన్యూ భవనంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ పాల్గొని ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. జిల్లా కలెక్టర్‌తో పాటు ప్రజల నుండి అర్జీలను స్వీకరించే కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ శివ్‌నారాయణ్‌శర్మ, డిఆర్ఓ ఏ.మలోల, ఫారెస్ట్ సటిల్మెంట్ ఆఫీసర్ రామకృష్ణారెడ్డి, స్పెషల్ డిప్యూటి కలెక్టర్లు తిప్పేనాయక్, మల్లికార్జున, ఆనంద్, వివిధ జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజల నుండి 330 అర్జీలను జిల్లా కలెక్టర్ స్వీకరించారు. ఇందులో భాగంగా ప్రజల వద్దకు వెళ్లి జిల్లా కలెక్టర్ అర్జీలను స్వీకరించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదిక అర్జీలను నాణ్యతగా పరిష్కరించాలని ఆదేశించారు. ఎలాంటి పెండింగ్ ఉంచకుండా ప్రత్యేక దృష్టి సారించి అర్జీల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వం వాట్సాప్ గవర్నెన్సెని మొదలు పెట్టడం జరిగిందని దీనిపై శిక్షణా కార్యక్రమాలు నిర్వహించాలని, విస్తృతంగా అవగాహన కల్పించాలన్నారు. జిల్లాలో హాస్టళ్లను బాగుచేసే కార్యక్రమం మొదలు పెట్టాలని, మండల ప్రత్యేక అధికారులు హాస్టళ్ల తనిఖీ ప్రారంభించాలని హాస్టళ్ల అభివృద్ధికి మినరల్ ఫండ్స్ నుండి నిధులు ఇవ్వడం జరిగిందని, వారు హాస్టల్‌ను అడాప్ట్ చేసుకోవాలని, వసతి గృహాల్లో మౌళిక సదుపాయాల కల్పనకు కృషి చేయాలన్నారు. క్షేత్రస్థాయిలో వివిధ కార్యక్రమాల అమలులో ప్రజాప్రతినిధులతో కలిసి అధికారులు పనిచేయాలన్నారు. ఇందులో ప్రజలకు కూడా భాగస్వామ్యం చేయాలన్నారు. క్షేత్రస్థాయిలో గ్రామాల్లో తాగునీటి నాణ్యతను ఆర్‌డబ్ల్యుఎస్, వైద్య ఆరోగ్యశాఖ అధికారులు తనిఖీ చేయాలని ఆదేశించారు. తాగునీటి సరఫరాకు సంబంధించి ఆర్‌డబ్ల్యుఎస్, మున్సిపల్ అధికారులు పెండింగ్ బిల్లులు గురించి తెలియచేయాలని, వాటి మంజూరుకు చర్యలు తీసుకుంటామన్నారు. వేసవిలో పశువులకు కూడా సరిపడే నీరు అందుబాటులో వుంచాలని ఇందుకోసం ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. పట్టణ ప్రాంతాల్లో నీటి పరీక్షలు జరగాలన్నారు. ఎక్కడా తాగునీటి ఇబ్బంది రాకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో జెడ్‌పి సిఇఒ ఆర్.రామచంద్రరెడ్డి, సిపిఐ అశోక్‌కుమార్, డిఆర్‌డిఏ పిడి ఈశ్వరయ్య, జిల్లా వ్యవసాయ అధికారి ఉమామహేశ్వరమ్మ, హౌసింగ్ పిడి శైలజ, ఐసిడిఎస్ పిడి వనజా అక్కమ్మ, జిల్లా సైనిక్ సంక్షేమశాఖ అధికారి పి.తిమ్మప్ప, డ్వామా పిడి సలీమ్‌బాష, డిటిసి వీర్రాజు, పిఆర్ ఎస్ఇ జహీర్‌అస్లాం, జిల్లా పరిశ్రమలశాఖ జనరల్ మేనేజర్ శ్రీధర్, ఆర్టీసి ఆర్ఎం సుమంత్ ఆర్ ఆదోని, డిఎంహెచ్ఒ డాక్టర్ ఈబి.దేవి, ఎన్‌టిఆర్ వైద్య సేవ ట్రస్ట్ జిల్లా కో ఆర్డినేటర్ డాక్టర్ కిరణ్‌కుమార్‌రెడ్డి, పశుసంవర్థకశాఖ జెడి వెంకటస్వామి, ఎల్‌డిఎం నర్సింగరావు, డిపిఒ నాగరాజునాయుడు, డిటిడబ్ల్యుఒ రామాంజనేయులు, బిసి వెల్ఫేర్ డిడి ఖుష్బూకొఠారి, డిపిఒ అరుణకుమారి, హార్టికల్చర్ డిడి నరసింహారావు, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు, ఆయా శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

బాల్య వివాహాలు లేని అనంతను తయారు చేయాలి

- జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్

పోస్టర్లను ఆవిష్కరిస్తున్న కలెక్టర్ వినోద్‌కుమార్

అనంతపురం కలెక్టరేట్, మార్చి 3 ప్రభాతవార్త

బాల్య వివాహాలు లేని అనంతను తయారు చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ పిలుపునిచ్చారు. సోమవారం అనంతపురం కలెక్టరేట్‌లోని రెవెన్యూ భవనంలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో బాల్య వివాహాలు లేని అనంత అని పోస్టర్లను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని బాల్య వివాహాల నిషేధ చట్టం 2006ను పకడ్బందీగా అమలు చేయాలన్నారు. చట్టం అతిక్రమిస్తే రెండు సంవత్సరాలు జైలు, ఒక లక్ష రూపాయల జరిమానా లేదా రెండు విధించబడుతాయన్నారు. బాల్య వివాహాలపై విస్తృతంగా అవగాహన కల్పించాలని సూచించారు. ఈ సందర్భంగా బాల్య వివాహాల నిరోధక అధికారులు పోస్టర్లను ఆవిష్కరించారు. అనంతరం బ్యాల వివాహాల నివారణకు కృషి చేయాలని అధికారులచేత ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన పోస్టర్‌పై కలెక్టర్ సంతకం చేశారు.

జాతీయ పశు వ్యాధి నియంత్రణ పథకం పోస్టర్ల ఆవిష్కరణ :

పశు సంవర్థకశాఖ ఆధ్వర్యంలో జాతీయ పశు వ్యాధి నియంత్రణ పథకం పోస్టర్లను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మార్చి 1వతేదీ నుండి 31వతేదీ వరకు గాలికుంటు వ్యాధి టీకాల కార్యక్రమం బ్రూసెల్లోసిస్ వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం నిర్వహించాలని, పశువులకు సకాలంలో టీకాలు చేయిద్దామని వ్యాధులను నిర్మూలిద్దామని ఆర్థిక ప్రగతిని సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ శివ్‌నారాయణ్‌శర్మ, డిఆర్ఓ ఏ.మలోల, ఫారెస్ట్ సెటిల్మెంట్ ఆఫీసర్ రామకృష్ణారెడ్డి, స్పెషల్ డిప్యూటి కలెక్టర్లు తిప్పేనాయక్, మల్లికార్జున, ఆనంద్, ఐసిడిఎస్ పిడి శ్రీదేవి, పశుసంవర్థకశాఖ జెడి వెంకటస్వామి, వివిధ శాఖల జిల్లా అధికారులు, పాల్గొన్నారు.

ప్రతిజ్ఞ చేయిస్తున్న దృశ్యం

సమస్యల పరిష్కారంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోండి

- పి జి ఆర్ ఎస్‌కు 246అర్జీలు -జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్

శ్రీసత్యసాయి జిల్లా, మార్చి 03, ప్రభాతవార్తప్రతినిధి:

ప్రజా సమస్యల పరిష్కార వేది కఖిలో వచ్చే అర్జీల పరిష్కారంపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ టీఎస్.చేతన్ ఆదేశించారు. శ్రీ సత్య సాయి జిల్లా లోని కలెక్టరేట్ సోమవారం నిర్వహించిన పిజిఆర్ఎస్ కార్యక్రమంలో 246 అర్జీలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్, డిఆర్ఓ విజయసారథి, పుట్టపర్తి ఆర్డిఓ సువర్ణ, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరి ష్కార వేదికఖిలో వచ్చే ప్రతి అర్జీకి అర్థవంతమైన సమాధానం ఇస్తూ త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ప్రతీ అర్జీని ఆడిటింగ్ చేస్తారని, అర్జీల పరిష్కారంలో క్షేత్ర స్థాయిలో అధికారులు, సిబ్బందితో సమన్వయం చేసుకుని అర్థ వంతమైన సమాధానాలు ఇవ్వాలన్నారు. జిల్లాలోని అందరూ మండల ప్రత్యేక అధికారులు మీ మండలాల్లో జిఎస్‌డబ్ల్యూ సర్వేలు, పి4 సర్వేను పర్యవేక్షించాలని, ఎంఎస్ఎంఇ సర్వే పురోగతిని కూడా పర్యవేక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో పరిశ్రమల శాఖ జిఎం నాగరాజు, పట్టు పరిశ్రమ శాఖ జెడి పద్మావతి, ఎపిఎంఐపి పిడి సుదర్శన్, సిపిఒ విజయ్ కుమార్, ల్యాండ్ సర్వే ఎడి విజయశాంతి భాయ్, ఎల్‌డిఎం రమణ కుమార్, ఉద్యానవన శాఖ చంద్రశేఖర్, మత్స్యశాఖ చంద్రశేఖర్ రెడ్డి, డిసిహెచ్ఓ తిపేంద్ర నాయక్, గిరిజన సంక్షేమ అధికారి మోహన్ రావు, సాంఘిక సంక్షేమ శాఖ ప్రతినిధి, శివరంగ ప్రసాద్, హ్యాండ్లూమ్స్ మరియు టెక్స్టైల్స్ శాఖ అధికారి రామకృష్ణ ఆర్డబ్ల్యూఎస్ ఎస్సి ఈ మల్లికార్జునయ్య, జిల్లా క్రీడల శాఖ అధికారి ఉదయ్ కుమార్, జెడ్ ఎమ్ సహాని సోని, గ్రామ వార్డు సచివాలయం నోడల్ ఆఫీసర్, సుధాకర్ రెడ్డి, డి ఎం అండ్ హెచ్ ఓ, ఐసిడిఎస్ పిడి ఫిరోజ్ బేగం, ప్రతినిధి స్కిల్ డెవలప్మెంట్ అధికారి హరి కిరణ్, పుట్టపర్తి మున్సిపల్ కమిషనర్ ప్రహ్లాద ఎస్ సి పి ఆర్ మురళి, జిల్లా ఎక్సైజ్ శాఖ అధికారి సహదేవ, ఆర్అండ్‌బి ఎస్‌సి ఈ.సంజీవయ్య, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

అర్జీలు స్వీకరిస్తున్న జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్

వేర్వేరు సంఘటనల్లో ఇద్దరు బాలుర మృతి

కార్తీక్ (ఫైల్ ఫోటో)

కళ్యాణదుర్గం, మార్చి 3 ప్రభాతవార్త:

కళ్యాణదుర్గం ప్రాంతంలో ఈతకు వెళ్లిన ఇద్దరు బాలురు వేరు వేరు సంఘటనలు మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. కళ్యాణ్ దుర్గం మండలం బాల వెంకటాపురం గ్రామంలో పెన్నా నదిలో ఈతకు వెళ్లిన కార్తీక్ ఇంటర్ విద్యార్థి మృతి చెందినట్లు తెలిపారు. అలాగే నారాయణపురం గ్రామంలో దర్శి అనే ఏడవ తరగతి చదువుతున్న విద్యార్థి రైల్వే పనుల కోసం తీసిన నీటి గుంటలో పడి మృతి చెందాడు. ఈ విద్యార్థుల సేవలు లభ్యం కాకపోవడంతో విషాదం అలుముకుంది. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నారు.

బొమ్మలింగేశ్వర స్వామి వారిని దర్శించుకున్న కాపు దంపతులు

కుందుర్పి. మార్చ్. 03. ప్రభాతవార్త.

కళ్యాణదుర్గం నియోజకవర్గం కుందుర్పి మండలం బెస్తరపల్లి గ్రామంలో జరుగుతున్న శ్రీశ్రీశ్రీ బొమ్మలింగేశ్వర స్వామి జాతర మహోత్సవం సందర్భంగా సోమవారం సాయంత్రం బీజేపీ నేత కాపు రామచంద్రారెడ్డి కాపు భారతి , బెస్తరపల్లి జీకే కృష్ణమూర్తి తో కలిసి వివిధ గ్రామాలనుండి వచ్చిన యాదవ సోదరుల తీసుకొచ్చిన స్వామి వార్లను దర్శించుకున్నారు. అంతకుముందు కాపు రామచంద్రారెడ్డి దంపతులు మొదటిసారి తమ గ్రామానికి విచ్చేసిన సందర్భంగా బెస్తరపల్లి కృష్ణమూర్తి మిత్ర బృందం స్వాగతం పలికారు దగ్గరుండి కాపు దంపతులకు ఆలయ కమిటీ వారుస్వామివారి. ప్రసాదాలు అందించారు. ఈ సందర్భంగా కాపు రామచంద్రారెడ్డి మాట్లాడుతూ. మిస్తరపల్లి కృష్ణమూర్తి నిర్వహిస్తున్నటువంటి అన్నదాన కార్యక్రమం కొనియాడారు తాను కూడా కొద్దిసేపు భక్తాదులకు అన్నసంతర్పణం వడ్డించారు. స్వామివారిని దర్శించుకోవడం చాలా సంతోషకరమన్నారు

మృతుల కుటుంబాలను పరామర్శించిన మెట్టు

కణేకల్లు, మార్చి 03 ప్రభాతవార్త:

మృతుల కుటుంబ సభ్యులను ఓదారుస్తున్న మెట్టు గోవిందరెడ్డి

ఉరవకొండ నియోజకవర్గంలోని కూడేరు వద్ద ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో కణేకల్లు మండల పరిధిలోని పూలచెర్ల గ్రామానికి చెందిన వైయస్ఆర్‌సిపి కార్యకర్త మహాభలేష్ భార్య మరియు వారి కుటుంబ సభ్యులు మృతి చెందిన విషయం తెలుసుకున్న రాయదుర్గం నియోజకవర్గం వైయస్ఆర్‌సిపి సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి సోమవారం జిల్లా ఆసుపత్రికి చేరుకొని మృతుల కుటుంబ సభ్యులను ఓదార్చారు. కణేకల్లు మండలంలోని పూలచెర్ల గ్రామానికి చెందిన మహాభలేష్ కుటుంబ సభ్యులు రోడ్డు ప్రమాదంలో మరణించడం చాలా బాధాకరమని తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. రోడ్డు ప్రమాణం చేసేటప్పుడు, ప్రయాణ సమయంలో తగు జాగ్రత్తలు తీసుకోని క్షేమంగా గమ్యస్థానానికి చేరుకోవాలని తెలిపారు. పరామర్శించిన వారిలో కణేకల్లు మండల కన్వీనర్ బ్రహ్మానందరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు మారేంపల్లి మారెన్న, మండల ఉపాధ్యక్షులు వేమన్న, మండల నాయకులు, ఇతర ముఖ్య నాయకులు తదితరులు ఉన్నారు.

శ్రీ శారద విద్యా విహార్‌లో ఘనంగా సైన్స్ దినోత్సవ వేడుకలు

కంబదూరు, మార్చి 03, ప్రభాతవార్త

మండల కేంద్రంలోని శ్రీశారదవిద్యావిహార్ ప్రైవేట్‌పాఠశాలలో సోమవారం కరస్పాడెంట్ రవికుమార్ ఆధ్వర్యంలో సైన్స్ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు వివిధ ప్రయోగాల నిర్వహించి ఎగ్జిబిషన్ ఏర్పాటు చేశారు. విద్యార్థులు ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్ ను పాఠశాల ప్రిన్సిపల్ రవికుమార్ పరిశీలించారు. ఎగ్జిబిషన్ ఏర్పాటుకు సహకరించిన పాఠశాల సిబ్బందిని ఆయన అభినందించారు. విద్యార్థులు తయారు చేసిన ప్రయోగాలు పలువురిని ఆకట్టుకున్నాయి. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులు సైన్స్ పట్ల అవగాహన కలిగి ఉండి భవిష్యత్తులో శాస్త్రజ్ఞులుగా ఎదగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

లాఠీ పట్టిన... రైతు బిడ్డ

కంబదూరు, మార్చి 03, ప్రభాతవార్త

ఎస్సై అరుణాచలం

తల్లిదండ్రులతో ఎస్సై అరుణాచలం

చదువుకుంటే ఏదైనా సాధించవచ్చనీ చదువు పేదరికం అడ్డు కాదనీ రైతు కుటుంబానికి చెందిన ఓయువకుడు నిరూపించాడు. వివరాల్లోకి వెళితే కంబదూరు మండలం కుర్లపల్లి గ్రామానికి చెందిన దుర్గప్ప, నాగరత్నమ్మ దంపతుల కుమారుడు సాకే అరుణాచలం తల్లిదండ్రుల సహాయ సహకారంతో బీటెక్ చదువుకున్నాడు. సామాన్య రైతు కుటుంబంలో జన్మించిన సాకే అరుణాచలం తపనతో కష్టపడి ఎస్సై పోటీ పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించి 2024 బ్యాచ్ ఎస్సైగా ఎంపికయ్యాడు. ఎస్సై ఉద్యోగం సాధించిన యువకుడు ఇప్పుడు మండలానికే గర్వకారణమయ్యాడు. గత కొద్ది రోజుల క్రితం అనంతపురం జిల్లా పోలీస్ పరేడ్ మైదానంలో హోంమంత్రి అనిత , డిఐజి సమక్షంలో ఔట్ పరేడ్ నిర్వహించారు. రైతుబిడ్డ లాఠీ పట్టి ఓ మారుమూల గ్రామం నుంచి పోలీస్ శాఖలో ఎస్సై ఉద్యోగం సాధించిన అరుణాచలంను తల్లిదండ్రులతో పాటు పలువురు ప్రజలు అభినందిస్తూ హర్షం వ్యక్తం చేస్తున్నారు.

అనుమానాస్పద స్థితిలో వృద్ధురాలు మృతి

రాయదుర్గం రూరల్, మార్చి 03 ప్రభాతవార్త:

కాలిపోయి పడి ఉన్న వృద్ధురాలి మృతదేహాన్ని పరిశీలిస్తున్న డీఎస్పీ, సీఐ

మృతురాలు నాగలి శివమ్మ ఫైల్ ఫోటో

పట్టణ సమీపంలోని శాంతినగర్ పెట్రోల్ బంక్ ఎదురుగా మట్టి దారిలో సోమవారం ఉదయం అనుమానాస్పద స్థితిలో వృద్ధురాలు మృతి చెందిన సంఘటన సోమవారం వెలుగుచూసింది. కళ్యాణదుర్గం డీఎస్పీ రవిబాబు, రాయదుర్గం అర్బన్‌సిఐ జయనాయక్ తెలిపిన వివరాల మేరకు పట్టణంలోని శాంతినగర్ వద్ద ఉన్న పెట్రోల్ బంక్ ఎదురుగా మహిళ శవం కనబడినట్లు సమాచారంరావడంతో వెంటనే సంఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించడం జరిగిందన్నారు. మహిళ అనుమాన్పాద స్థితిలో శవమై కనబడడంతో అక్కడ పరిశీలించగా ఆచుట్టుపక్కల బాటిల్, అగ్గిపెట్టి తదితరవాటిని గుర్తించామన్నారు. సదరు మహిళ ఆత్మహత్య చేసుకుని చనిపోయినదా లేదా వేరే ఎవరైనా చంపినారా అనేది తెలియాల్సి ఉందన్నారు. చనిపోయిన మహిళ వయస్సు సుమారు 35 నుండి 40సంవత్సరాల ఉంటుందని, ఈమె మెడలో కాలిపోయిన నల్లపూసల దండ ఉందన్నారు. మిగతా ఎలాంటి విలువైన వస్తువులు లేవని, శరీరమం పైన పెట్రోల్ లేదా కిరోసిన్ పోసి అంటించినట్లుగా తెలుస్తోందన్నారు. ఈమె చనిపోయి సుమారు ఉదయం 2 నుండి 3గంటల అయినట్లుగా ఉందని, పూర్తి వివరాలు తెలియాల్సి ఉందని, ఈమె వివరాలు తెలిసేనత సెల్ నెంబర్ 9440901869కు సమాచారం అందించాలని ఆయన కోరారు. ఈ నేపథ్యంలో విషయం తెలుసుకున్న మృతురాలి బంధువులు అందించిన సమాచారం మేరకు ఈ మహిళ పట్టణంలోని శాంతినగర్‌లో నివాసం ఉంటున్న నాగలి శివమ్మ (69) గా తెలిసిందన్నారు. కానీ ఆమె మృతికి సంబంధించిన వివరాలు విచారించి తగిన చర్యలు తీసుకుంటామని డీఎస్పీ, సీఐలు తెలిపారు.

వైసిపి మండల యూత్ అధ్యక్షుడిగా కురుబ తేజ.

మొట్టును సన్మానిస్తున్న దృశ్యం.

కణేకల్లు, మూర్చి 03 ప్రభాతవార్త:

కణేకల్లు మండలం బ్రహ్మసముద్రం గ్రామానికి చెందిన కురుబ తేజ కణేకల్లు మండలం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ యువత అధ్యక్షుడిగా ఏకగ్రావంగా ఎన్నుకున్నట్లు కణేకల్లు మండల వైయస్సార్ కాంగ్రెస్ కన్వీనర్ పాటిల్ బ్రహ్మానందరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఎన్నికైన నూతన మండల యువ అధ్యక్షులు కురుబ తేజ సోమవారం రాయదుర్గం నియోజకవర్గం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మొట్టు గోవిందరెడ్డి ని కలిసి శాలవా కప్పి పూలమాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఏ వన్ కాంట్రాక్ట్ వైసిపి సీనియర్ నాయకుడు జయరాంరెడ్డి మండల కన్వీనర్ పాటిల్ బ్రహ్మానందరెడ్డి ఆర్కే బద్రీ మల్లికార్జున గౌడ లోకేష్ గౌడ కిషోర్ గౌడ భాషా తదితరులు పాల్గొన్నారు.

బంగారు దుకాణాలపై కర్ణాటక పోలీసులు దాడులు

హిందూపురం మార్చి 03 ప్రభాతవార్త

బంగారు దుకాణాల వద్ద కర్ణాటక పోలీసుల వాహనం

హిందూపురం పట్టణంలోని మెయిన్ బజార్ లో ఉన్న బంగారు దుకాణాలపై సోమవారం కర్ణాటక రాష్ట్రం పోలీసులు దాడులు నిర్వహించారు కర్ణాటక రాష్ట్రం చిత్రదుర్గంలో దొంగలించిన బంగారం హిందూపురం పట్టణంలోని రెండు దుకాణాలలో విక్రయించినట్లు గుర్తించారు కర్ణాటక పోలీసుల దాడులను గమనించిన వ్యాపారులు దుకాణాలకు తాళం వేసి వెళ్లిపోయారు పట్టణంలోని బంగారుషాపులపై కర్ణాటక పోలీసులదాడులు నిత్యంసాగుతున్న వ్యాపారులలోమాత్రం మార్పు రావడం లేదు.

ఆలయ అభివృద్ధికి 5 లక్షలు విరాళం

హిందూపురం మార్చి 03 ప్రభాతవార్త

విరాళం అందజేస్తున్న నాగరాజు, లక్ష్మి

శ్రీరామలింగేశ్వర స్వామి ఆలయ అభివృద్ధి నిర్మాణం కొరకు మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ రావిళ్ళ లక్ష్మి, నాగరాజులు సోమవారం ఐదు లక్షల రూపాయలను విరాళంగా ఆలయ కమిటీ సభ్యులు, గ్రామపెద్దలకు అందజేశారు ఈసందర్భంగా దాతలు మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి అన్ని విధాలా సహకరిస్తామని హామీ ఇచ్చారు.

మహిళల ఆర్థిక ఎదుగుదలే ప్రభుత్వ లక్ష్యం

హిందూపురం టౌన్ మార్చి 03 ప్రభాతవార్త

సమావేశంలో మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్ డి,ఇ రమేష్

మహిళల ఆర్థిక ఎదుగుదలే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని హిందూపురం మున్సిపల్ చైర్మన్ డి,ఇ రమేష్ అన్నారు సోమవారం హిందూపురం పట్టణంలోని సత్యనారాయణ పేటలో ఉన్న శ్రీ గణేష్ మహిళా సమైక్య సంఘం కార్యనిర్వహణ వర్గ సమావేశంలో మున్సిపల్ చైర్మన్ పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు సమైక్య ద్వారా రుణాలు తీసుకుని స్వయం ఉపాధి కొరకు వినియోగించుకోవాలని తెలిపారు రాష్ట్రంలో మహిళల అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎన్నో అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతున్నారని అన్నారు అనంతరం సమైక్య పుస్తకాలు తనిఖీ చేశారు ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు, టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

భర్త మరణ వార్త విని భార్య ఆత్మహత్య

హిందూపురం టౌన్ మార్చి 03 ప్రభాతవార్త

మృతి చెందిన భార్యాభర్తలు

హిందూపురం మండలం కోటిపి గ్రామంలో సోమవారం విషాదకర సంఘటన చోటు చేసుకుంది తిమ్మారెడ్డి (61) అనే రైతు వ్యవసాయ పొలంలో గుండెపోటు రావటంలో మృతి చెందాడు భర్త మరణ వార్త విని తట్టుకోలేక భార్య భాగ్యమ్మ (58) ఇంటి సమీపంలో చెట్టుకు ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది గ్రామంలో గంటల వ్యవధిలోనే భార్యాభర్తలు ఇద్దరు మృతి చెందడంతో విషాదఛాయలు అలముకున్నాయి తిమ్మారెడ్డి తన ఇద్దరు కుమారులతో కలిసి తనకు ఉన్న మూడు ఎకరాల పొలంలో వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిచేవాడు సాఫీగా జీవనం సాగుతున్న కుటుంబంలో భార్య భర్తలు ఇద్దరు ఒకేరోజు మృతి చెందడంతో కుటుంబ సభ్యులు కన్నీటి పర్యంతమయ్యారు ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకొని భాగ్యమ్మ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తరలించారు.

బాలయోగికి ఘన నివాళులు..

రాయదుర్గం, మార్చి 03 ప్రభాతవార్త:

బాలయోగి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తున్న బిఎం నాదల్

టిడిపి నాయకులు దళితనేత జిఎంసి బాలయోగి వర్ధంతి సందర్భంగా టిడిపి నాయకులు బిఎం నాదల్ వారి చిత్రపటాలకు పుష్పగుచ్చాలతో ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ గర్వించే నాయకులు, దేశంలోనే అత్యున్నతమైన లోక్‌సభ తొలి దళిత స్పీకర్‌గా సేవలందించి దేశ రాజకీయాల్లో తనదైన ముద్రవేసిన కోనసీమ ముద్దుబిడ్డ, టిడిపి నేత స్వర్గీయ జిఎంసి బాలయోగి వర్ధంతి సందర్భంగా ఘనంగా నివాళులు అర్పిస్తున్నామన్నారు. బడుగు, బలహీనవర్గాల అభ్యున్నతికి అహర్నిశలు కృషిచేసిన మహోన్నత వ్యక్తి బాలయోగి అన్నారు. సామాన్య కుటుంబంలో జన్మించి అత్యున్నతమైన లోక్‌సభ స్పీకర్‌గా ఎదిగిన బాలయోగి జీవితం స్ఫూర్తిదాయకమని, రాష్ట్రానికి, దేశానికి ఆయన చేసిన సేవలను స్మరించుకుంటూ బాలయోగి ఆశయసాధనకు ప్రతి ఒక్కరం పునరంకితమవుద్దామన్నారు.

భక్తులకు చల్లని మజ్జిగ, వాటర్ ప్యాకెట్లు, ప్రసాదం పంపిణీ

ఉదయం ఆలయానికి ఎమ్మెల్యే కాంపౌండ్ నిర్మిస్తామని

హామీ ప్రస్తుతం పనులు ప్రారంభం

హర్షం వ్యక్తం చేస్తున్న యాదవ సోదరులు

కుందుర్పి, మార్చి 03 ప్రభాతవార్త

కుందుర్పి మండలం బెస్తరపల్లి గ్రామమలో గత రెండు రోజులుగా జరుగుతున్నా బొమ్మలింగేశ్వర స్వామి ఉత్సవాలల్లో భాగంగా నేడు ఉదయం స్వామి వారిని దర్శనం చేసుకుని వెళ్లి అసెంబ్లీ సమావేశాలకు హాజరై అందరి మందనలు పొందిన శాసన సభ్యులు శ్రీ అమిలినేని సురేంద్ర బాబు గారు . ఉదయం దర్శనం చేసుకున్న తర్వాత పూజారుల విజ్ఞప్తి మేరకు ఆలయానికి ప్రహరీ గోడ నిర్మిస్తామని ఉదయం హామీ ఇచ్చారు.ప్రస్తుతం అక్కడకు సిమెంట్ ఇటుక పెళ్లలు తీసుకువచ్చి భూమి పూజ చేసి పనులు ప్రారంభం చేసేల చర్యలు తీసుకోవడం ఎమ్మెల్యే హామీకు ఎలా కట్టుబడి ఉంటరనడానికి ఇదే నిదర్శనం. ఫలితంగా యాదవ సోదరులు హర్షం వ్యక్తం చేసారు. అలాగే మండే ఎండల్లో వచ్చే భక్తులందరికి చల్లటి మజ్జిగ మంచినీరు ప్రసాదం పంపిణీ చేయాలనీ ఆయన సిబ్బందికి ఆదేశాలు చేయడంతో నిరంతరాయంగా ఉదయం 10 గంటల నుండి వేలాది మందికి పంపిణీ చేస్తున్నారు. మంచి మధ్యాహ్నం చల్లటి మజ్జిగ తాగి ఎమ్మెల్యే కల్పించిన సౌకర్యలకు భక్తులు ఆయనను ఆశీర్వాదిస్తున్నారు. అఖిల భారత యాదవ సంఘం జిల్లా అధ్యక్షులు మంగంపల్లి కుబేర్ యాదవ్. సెట్టూరు మండలం మాజీ ఎంపీపీ కంబాలపల్లి ఆదిశేషు. యాదవ సహోదరులు తెలుగుదేశం పార్టీ నాయకులుతదితరులు పాల్గొన్నారు.

ఘనంగా నాగలింగేశ్వరస్వామి ఉత్సవాలు

డి.హీరేహాళ్, మార్చి 03 ప్రభాతవార్త:

ప్రత్యేకలంకరణలో పూజలందుకుంటున్న నాగలింగేశ్వరస్వామి

భక్తుల కోలహాల మధ్య సోమవారం నాగలింగేశ్వరస్వామి ఉత్సవాలు వైభవంగా జరిగాయి. డి.హీరేహాళ్ మండల పరిధిలోని నాగలాపురం, చెర్లోపల్లి గ్రామాల మధ్య కొలవై ఉన్న భక్తుల కొంగు బంగారంగా వెదజల్లుతున్న నాగలింగేశ్వరస్వామి ఉత్సవాలను ఆలయ కమిటి సభ్యులతో పాటు భక్తులు అంగరంగ వైభవంగా నిర్వహించారు. వేకువజామున అర్చకులు స్వామివారి లింగాన్ని గంగ పూజ అనంతరం జలంతో శుద్ధిచేసి స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించి జలాభిషేకం, పుష్పాభిషేకం, రుద్రాభిషేకం, కుంకుమార్చన తదితర పూజలు అనంతరం మహా మంగళహారతి తో పూజలు పూర్తిచేసి భక్తులకు తీర్థప్రసాదాలు పంచారు. ఉదయం స్వామివారి ఉత్సవ తేరు ఉత్సవాలు నిర్వహించి భక్తులకు అన్న సంతర్పణగావించి స్వామివారి ఉత్సవాల్లో భాగంగా స్వామివారి తేరును ప్రత్యేకంగా అలంకరించి సాయంకాలం భక్తుల కోలాహాల మధ్య స్వామివారి దేవాలయ ఆవరణలో రథోత్సవంను లాగారు. స్వామివారు ఉత్సవాల సందర్భంగా ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా డి.హీరేహాళ్ ఎస్సై గురుప్రసాద్‌రెడ్డి తమ సిబ్బందితో పగడ్బందీగా బందోబస్తు నిర్వహించారు.

మధ్వానేశ్వరస్వామికి భక్తుల పానకాలు సమర్పణ

కళాశాలతో స్వామివారికి పానకాలు తీసుకెళ్తున్న మహిళలు..

రాయదుర్గం, మార్చి 03 ప్రభాతవార్త:

రాయదుర్గం నియోజకవర్గం వాల్మీకి సంక్షేమ సేవా సమితి అధ్యక్షులు నాయకుల బండి క్రిష్టప్ప మద్వానేశ్వర స్వామికి భక్తులు సమర్పించు పానకాలు కార్యక్రమంలో పాల్గొన్నారు. సోమవారం రాయదుర్గం పట్టణంలోని రాజీవ్‌గాంధీ కాలనీకి చెందిన రాయదుర్గం మండలంలోని 74ఉడేగోళంలో వెలసిన మద్వానేశ్వర స్వామి భక్తులైన వాల్మీకి సామాజిక వర్గం సోదరులు ఆహ్వానం మేరకు వారు నిర్వహించిన పానకాలు తరలింపు కార్యక్రమంలో పాల్గొని కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఆ సామాజిక వర్గం సహోదరులు శివరాత్రి అనంతరం స్వామివారి ఉత్సవాలు సందర్భంగా స్వామివారికి పానకాలు సమర్పించడం పూర్వీకుల నుండి ఈ సాంప్రదాయం ఆనవాయితీగా కొనసాగుతోంది. ప్రత్యేకంగా ఎద్దుల బండిలో ఎక్కించి మహిళలు కళాశాలు, డప్పులతో ఊరేగింపుగా కదులుతూ స్వామి వారి ఆలయముకు తరిలారు. ఈ నేపథ్యంలో ఆయన మాట్లాడుతూ సనాతన ధర్మాన్ని పాటిస్తూ పూర్వీకుల నుండి ఆనవాయితీగా వస్తున్న స్వామివారికి పానకాలు సమర్పణ కార్యక్రమం చేసి ఆ భగవంతుడు ఆశీస్సులు పొందడం భక్తులు ఉత్తమ మార్గానికి నిదర్శనమని ఆయన తెలిపారు. భక్తితోనే మానవులకు ముక్తి లభిస్తుందని ఎలాంటి కల్మషం లేని భక్తితోనే మానవులు ఆ భగవంతుని కృపకు పాత్రులు అయితే భగవంతుడు కర్మ ఫలాలను సిద్ధింప చేస్తారని ఈ విషయం అందరూ దృష్టిలో ఉంచుకొని దైవభక్తులా కొనసాగాలని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో వాల్మీకి సంక్షేమ సేవా సమితి ప్రధాన సలహాదారులు తలారి రాజప్ప, మీడియా సలహాదారులు తలారి మల్లయ్య, సభ్యులు అజయ్‌టైలర్ రఘు, లాలెప్ప, శ్రీనివాసులు, శివన్న, శ్రీరాములు, నాగరాజు, చిన్నా, మిత్రులు భీమరాజులు, గొల్ల బండి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

అన్యాక్రాంతమయిన భూమి గుర్తింపు

అమరాపురం మార్చి 3 ప్రభాతవార్త

సర్వే చేస్తున్న దృశ్యం

మండల కేంద్రంలోని బావాజీ లక్ష్మణ్ దాస్ జడ్పీ హెచ్ ఎస్ పాఠశాల అమరాపురం నడిబొడ్డులో ఉన్నది. బావాజీ ముకుందాస్ వారి తండ్రి జ్ఞాపకార్థమై బాలాజీ లక్ష్మణ్ దాస్ పేరుతో 9 ఎకరాల 38 సెంట్లు జడ్పీహెచ్ఎస్ స్కూల్ కి దాన పత్రం ఇవ్వడం జరిగినది. ఈ భూమి అన్యాక్రాంతానికి గురి అయిందని ఫిర్యాదు చేయడంతో పై అధికారులు చర్యలు తీసుకొని సర్వే నిర్వహించడం జరిగినదని రవిచంద్ర తెలిపారు. అన్యాయక్రాంతానికి గురి అయిన భూమిని సర్వేయర్లు గుర్తించినట్లు తెలిపారు. ఈ విషయమై బాబాజీ లక్ష్మణ్ దాస్ గారి మనవడు రవిచంద్ర మాట్లాడుతూ ఇది విద్యాసంస్థలకు జడ్పీ బోర్డ్ వారికి సంబంధించిన ఆస్తితప్ప ఏఇతర ప్రైవేట్‌వ్యక్తులు కమర్షియల్‌కాంప్లెక్స్ కట్టుకోవడానికి ప్రైవేట్ వ్యక్తులు వాడుకోవడానికి వీల్లేదని ఈ అన్యాక్రాంతానికి గురి అయిన భూమిని జడ్పీ బోర్డ్ వారు ఆధీనంలో తీసుకోవాలని రవిచంద్ర తెలియచేశారు.అమరాపురం మండల సర్వే సిబ్బంది మరియు పూర్వ విద్యార్థులు హెడ్మాస్టర్,జడ్పిహెచ్ఎస్ స్కూల్‌టీచర్లు పాల్గొన్నారు.

మున్సిపాలిటీ రిజర్వ్ స్థలాల సంరక్షనే లక్ష్యం

-స్థలాల కంచె నిర్మాణానికి భూమిపూజ

-కబ్జాల నుండి కాపాడేందుకేనన్న టిడిపి నాయకులు

గుంతకల్లు, మార్చి 3 ప్రభాతవార్త

భూమిపూజ కార్యక్రమంలో పాల్గొన్న టిడిపి నాయకులు

వుందు తరాలను దృష్టిలో వుంచుకుని మున్సిపాలిటీ రిజర్వ్ స్థలాలను సంరక్షించడమే లక్ష్యమని టిడిపి నాయకులు పేర్కొన్నారు. ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం ఆదేశాల మేరకు సోమవారం మున్సిపల్‌చైర్మన్ ఎన్.భవాని, కమీషనర్ నయీమ్‌అహమ్మద్ ఇతర సిబ్బందితో కలిసి టిడిపి నాయకులు రిజర్వ్ స్థలాల కంచె నిర్మాణ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఇందులో భాగంగా 4వవార్డు సోనియాగాంధీకాలనీలోని సర్వేనెంబర్ 597లో వున్న రిజర్వ్ స్థలాలకు టిడిపి ఇన్‌చార్జ్ గుమ్మనూరు నారాయణస్వామి పార్టీ నాయకులతో కలిసి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ భూములతో పాటు మున్సిపాలిటీ రిజర్వ్ స్థలాలను కూడా గత వైకాపా నాయకులు కబ్జాలకు పాల్పడ్డారని ఆరోపించారు. ఈ నేపథ్యంలో రిజర్వ్ స్థలాలను కాపాడాలన్న సదుద్దేశ్యంతోనే ఎమ్మెల్యే ఆదేశాల మేరకు మున్సిపాలిటీ పరిధిలోని అన్ని రిజర్వ్ స్థలాలకు కంచె నిర్మాణ పనులు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు తలారి మస్తాన్నప్ప, న్యాయవాది ప్రతాప్‌నాయుడు, నాయకులు గుమ్మనూరు వెంకటేష్, చిప్పగిరి ప్రతాప్, వార్డు ఇన్‌చార్జ్ రవి, తదితరులు పాల్గొన్నారు.

రైతుల సమస్యలు పరిష్కరించాలని వినతి

చిలమత్తూరు, మార్చి 3 ప్రభాతవార్త

డిప్యూటి తహశీల్దార్‌కు వినతిపత్రం అందచేస్తున్న దృశ్యం

రైతుల సమస్యలను పరిష్కరించాలని ఏపి రైతు సంఘం ఆధ్వర్యంలో సోమవారం డిప్యూటి తహశీల్దార్‌కు వినతి పత్రం అందచేశారు. ఈ సందర్భంగా రైతు సంఘం నాయకులు మాట్లాడుతూ రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర, బీమా సౌకర్యం కల్పించాలన్నారు. హంద్రీనీవా కాలువను వెడల్పు చేస్తూ అన్ని చెరువులకు నీటిని సరఫరా చేయాలన్నారు. గ్రీన్ ఎనర్జీ కారిడార్ పేరిట సేకరిస్తున్న రైతుల భూములను నిలుపుదల చేయాలని, సాగులో వున్న వారికి పట్టా పాసుపుస్తకాలు ఇవ్వాలని, పట్టు రైతుల ప్రోత్సాహక బకాయిలు 72 కోట్లు వెంటనే విడుదల చేయాలని, రైతుల అకౌంట్‌లోకి వేయాలని, సెజ్ పేరుతో సేకరించి పరిశ్రమలు ఏర్పాటు చేయని ప్రాంతాల్లో భూములను రైతులకు తిరిగి ఇవ్వాలని, వ్యవసాయ మోటర్లకు ట్రాన్స్‌ఫార్మర్ల ధరలు తగ్గించాలని, విద్యుత్ అదనపు చార్జీలు రైతులపై పడకుండా చూడాలని, స్మార్ట్ మీటర్లు బిగించకుండా చర్యలు తీసుకోవాలని, పగలు విద్యుత్ ఇవ్వాలని, పంట కాలువలను మరమ్మతులు చేయాలని, పాల రైతులకు గిట్టుబాటు ధర, పశుగ్రాసం, దాణా వైద్య సౌకర్యాలు ప్రభుత్వమే భరించాలని, దాణాపై 50 శాతం సబ్సిడీ ఇవ్వాలని, ఆవులు, గేదెలకు ప్రభుత్వమే ఇన్సూరెన్స్ పథకం ప్రచారం చేసి అమలు చేయాలని పాలకు అదనంగా లీటర్‌కు 10 రూపాయలు ప్రభుత్వ ప్రోత్సాహకం ఇవ్వాలని, పండ్లతోటల రైతులకు గిట్టుబాటు ధరలు, మార్కెట్ సౌకర్యం కల్పించాలని, జ్యూస్ ఫ్యాక్టరీలు ఏర్పాటు చేయాలని, డ్రిప్, స్ప్రింక్లర్లకు జిఎస్‌టి రద్దు చేయాలని, 90 శాతం సబ్సిడీ ఇవ్వాలని, చుక్కల భూములతో సహా రైతులు సాగులో వున్న బంజరు భూములన్నింటికీ పట్టాలు ఇవ్వాలని, జిల్లాలో సన్న, చిన్నకారు రైతులకు డ్రిప్, స్ప్రింక్లర్లు సౌర పరికరాలు పూర్తి సబ్సిడీతో ఇవ్వాలని వారు వినతిపత్రంలో పేర్కొన్నారు.

శివరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించాము

-ఆలయ చైర్మన్ కరణం రామానందన్

-ఉత్సవాల నిర్వహణకు సహకరించిన అధికారులకు ఘన సన్మానం

లేపాక్షి, మార్చి 3 ప్రభాతవార్త

డిఎస్‌పి మహేష్‌ను సత్కరిస్తున్న చైర్మన్ రామానందన్

ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన శ్రీదుర్గా పాపనాశేశ్వర వీరభద్రస్వామి దేవాలయంలో ఐదు రోజుల పాటు శివరాత్రి ఉత్సవాల నిర్వహణ విజయవంతంగా ముగిశాయి. ఈ నేపథ్యంలో లేపాక్షి ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ కరణం రామానందన్, ఆలయ కార్యనిర్వహణ అధికారి నరసింహమూర్తిలు అధికారులను ఘనంగా సత్కరించారు. డిఎస్‌పి మహేష్, సిఐలు జనార్ధన్, ఆంజనేయులు, కరీముల్లా, ఎస్ఐలు నరేంద్ర, మునీర్‌అహ్మద్, ఎంపిడిఒ నరసింహమూర్తి, డిటి కుమార్‌స్వామిరెడ్డి, ఏఇ వెంకటేశ్వర్లు, ఎంఇఒ నాగరాజు, ఏఒ శ్రీలత, పంచాయతీ కార్యదర్శి రమేష్, పురావస్తుశాఖ సహాయకులు రాము, దేవాదాయశాఖ మల్లికార్జున, పోలీసు, విద్యుత్‌శాఖ సిబ్బందిని శాలువాలు, పూలమాలలతో పాటు మెమొంటోలను అందచేసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా రామానందన్ మాట్లాడుతూ గత ఏడాది కంటే ఈ ఏడాది ఉత్సవాలు ఘనంగా జరిగాయన్నారు. మండల స్థాయి అధికారులు అందరూ ఉత్సవాల్లో భాగస్వాములై విజయవంతానికి కృషి చేశారని పేర్కొన్నారు. అశికారులందరినీ ఘనంగా సత్కరించారు. అనంతరం డిఎస్‌పి మహేష్ ఆధ్వర్యంలో లేపాక్షి ఆలయ కమిటీ చైర్మన్ రామానందన్, ఆలయ ఇఒ నరసింహమూర్తిలను పూలమాలలు వేసి ఘనంగా సత్కరించారు.

చైర్మన్‌ను సన్మానిస్తున్న పోలీసులు, అధికారులు

మహాధర్నా కార్యక్రమానికి తరలిన సిపిఐ శ్రేణులు

లేపాక్షి, మార్చి 3 ప్రభాతవార్త

మహాధర్నాకు తరలివెళుతున్న సిపిఐ నాయకులు

పట్టణంలోని కలెక్టరేట్ వద్ద నిర్వహించిన సిపిఐ మహా ధర్నా కార్యక్రమానికి లేపాక్షి మండలానికి చెందిన సిపిఐ శ్రేణులు సోమవారం తరలివెళ్లారు. ఈ సందర్భంగా సిపిఐ మండల కార్యదర్శి శివప్ప మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారానికి మహాధర్నా కార్యక్రమంలో పాల్గొనడం జరిగిందన్నారు. ప్రధానంగా ఇళ్లు లేని నిరుపేదలకు పట్టణంలో రెండు సెంట్లు, గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు స్థలాన్ని ఇవ్వాలన్నారు. అదేవిధంగా ఇంటి నిర్మాణం కోసం ప్రభుత్వమే 5

17 నుంచి జరిగే పదో తరగతి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించండి

పరీక్షల విభాగం జారీ చేసిన నిబంధనలను ఖచ్చితంగా పాటించండి - కలిసి కట్టుగా పనిచేసి జిల్లాకు మంచి పేరు తీసుకురండి - సీఎస్, డీవోలకు డీఈవో ఎం.ప్రసాద్ బాబు ఆదేశం

అనంతపురం న్యూటౌన్, మార్చి 3 ప్రభాతవార్త

ఈనెల 17వ తేదీ నుండి ఏప్రిల్ 1వ తేదీ వరకు జరిగే పదో తరగతి, ఓపెన్ స్కూల్ పదో తరగతి పబ్లిక్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా విద్యాశాఖ అధికారి ఎం.ప్రసాద్ బాబు ఆదేశించారు. సోమవారం నగరంలోని ఎస్ఎస్బీఎన్ కళాశాలలో పదో తరగతి పరీక్షల ఛీఫ్ సూపరింటెండెంట్, డిపార్ట్‌మెంట్ ఆఫీసర్లకు ఒక రోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భ ంగా డీఈవో మాట్లాడుతూ...ఈనెల 17వ తేదీ నుండి ఏప్రిల్ 1వ తేదీ వరకు పదో తరగతి, ఓపెన్ స్కూల్ పదో తరగతి పరీక్షలు జరుగుతున్నాయన్నారు. ఇందు కోసము 135 పరీక్షల సెంటర్లు ఎంపిక చేశామని, అందులో ఏ-క్యాటగిరీ సెంటర్లు 98, బి-క్యాట గిరీ సెంటర్లు 37 ఉన్నాయన్నారు. జిల్లా వ్యాప్తంగా మొత్తం 32,803 మంది రెగ్యులర్ విద్యార్థులు, 1114 మంది ఓపెన్ స్కూల్ పదో తరగతి విద్యార్థులు పరీక్షలు రాయడానికి హాజరుకాబోతున్నారన్నారు.

135 మంది సీఎస్‌లు, 135 మంది డీవోలు, దాదాపు 1450 మంది ఇన్విజి లేటర్లను నియమిం చామన్నారు. ప్రతి రోజు ఉదయం 9:30 గంటల నుండి 12:45 గంటల వరకు పరీక్షలు జరుగుతాయన్నారు. పరీక్షల్లో మాస్ కాఫీ యింగ్ జరగకుండా ఫ్లయింగ్, సిట్టింగ్ స్క్వాడ్స్ బృందాలను నియమి ఈ సారి రెగ్యులర్, ఓపెన్ స్కూల్ పదో తరగతి పరీక్షలు ఒకే సారి జరుగుతున్నాయని, అందువలన సీఎస్, డీవోలు, ఇన్విజిలేటర్లు ప్రశ్నపత్రాలను ఒకటికి నాలుగు సార్లు పరిశీలి ంచి విద్యార్థులు ఇవ్వాలని ఆదేశించారు. పరీక్షల్లో ఎలాంటి మాస్ కాఫీయింగ్ జరగకుండా గట్టి చర్యలు తీసుకోవాలన్నారు. సీఎస్, డీవోలు ఒక రోజు ముందుగానే పరీక్షల కేంద్రాలను పరిశీలించి అక్కడ విద్యార్థులకు కావాల్సిన బెంచీలు, ఫ్యాన్లు, లైట్లు, త్రాగునీరు, మరుగుదొడ్లు తదితర మౌళిక వసతులు ఉన్నాయా? లేదా? అని పరిశీలించాలని ఆదేశి ంచారు. పరీక్షలు జరిగే సమయంలో భయట వ్యక్తుల ను అను మతించ కూడదన్నారు. విద్యార్థులను చెకింగ్ పేరుతో ఇబ్బందులు పెట్టకూడద న్నారు. ఈ పరీక్షల్లో నాతో పాటు అందరం కలిసి కట్టుగా బాగా పనిచేసి ఎలాంటి ఘటనలకు తావులేకుండా, విజయ వంతం చేసి అనంతపురం జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆదేశించారు. ఏసీ గోవిందనాయక్ మా ట్లాడుతూ...జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు డీఈవో ఆధ్వర్యంలో పదో తరగతి రెగ్యులర్, ఓపెన్ స్కూల్ పదో తరగతి పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు. పరీక్షల విధులు నిర్వహిస్తున్న ప్రతి ఒక్కరు పరీక్షల విభాగం జారీ చేసిన నిబంధనలు, సూచనలను తప్పకుండా పాటించాల న్నారు. అందరం బాగా పనిచేసి పరీక్షలను విజయవంతం చేయాలని సూచిం చారు. పరీక్షల విధుల్లో ఏదైనా సందేహాలుంటే తన దృష్టికి తీసుకురా వాలన్నారు. అనంతరం అనంతపురం డీవైఈవో శ్రీనివాసరావు పరీక్షల విధులపై ఉదయం నుండి మధ్యాహ్నం వరకు బాగా అర్థమయ్యేలా శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీఎస్, డీవోలు, విద్యాశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

మాట్లాడుతున్న డీఈవో ఎం.ప్రసాద్ బాబు, పక్కన ఏసీ గోవిందనాయక్, డీవైఈవో శ్రీనివాసరావు

శిక్షణకు హాజరైన సీఎస్, డీవోలు

పీవీ సునీల్ కుమార్ సస్పెన్షన్ సహజ న్యాయ సూత్రాలకు విరుద్ధం

ఏపి షెడ్యూల్డ్ క్యాస్ట్స్ షెడ్యూల్డ్ ట్రైబ్స్ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు కటిక జయరాం

అనంతపురం న్యూటౌన్, మార్చి 3 ప్రభాతవార్త

సీనియర్ ఐపీఎస్ అధికారి సునీల్ కుమార్‌ను ప్రభుత్వం సస్పెండ్ చేయడం సహజ న్యాయ సూత్రాలకు విరుద్ధమని ఏపి షెడ్యూల్డ్ క్యాస్ట్స్ షెడ్యూల్డ్ ట్రైబ్స్ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు కటిక జయరాం, నాయకులు ప్రకాష్ బాబు, రాజా రమేష్, రుషికేష్, శాంతిముని, పవన్, లక్ష్మినారాయణ, నాగరాజు, ఆంజినేయులు, నాగార్జున, బొజ్జ నాయక్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. అనుమతి లేకుండా సునీల్ కుమార్ విదేశాలకు వెళ్లారనే కారణంగా ఆయనను సస్పెండ్ చేస్తున్నట్లు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం. పీసీ సునీల్ కుమార్ పూర్తిగా తన సొంత ఖర్చులతో, వ్యక్తిగత హోదాలో ఆమెరికాలో ఉంటున్న కుమారుడిని చూడటానికి వెళ్లారన్నారు. అయినా సస్పెండ్ చేయడం కేవలం ప్రభుత్వ కుట్రగానే భావించాల్సి ఉంటుందన్నారు. నిబం ధనల ప్రకారంగా నోటీసులు జారీ చేసి, ఆయన వివరణ తీసుకోవాలన్నారు. ఆయన ఇచ్చే వివరణ సంతృప్తికరంగా లేకపోతే అప్పుడు తదుపరి చర్యలు తీసుకోవాల న్నారు. కానీ కూటమి ప్రభుత్వం ఈ నిబంధనలను ఏమాత్రం పట్టించుకో లేదని తప్పుపట్టారు.

ప్రభుత్వం కనీసం నోటీసులు జారీ చేయకుండా ఏకపక్షంగా సస్పెండ్ చేయడం సరైంది కాదన్నారు.రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత వెనుబడిన వర్గాల అధికారులపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతు ందన్నారు. పలువురు ఏఎస్ఎస్, ఐపీఎస్ అధికారులకు పోస్టింగులు ఇవ్వకుండా ఉద్దేశ్య పూర్వకంగా అవమాని స్తుందన్నారు. ఉద్యోగులపై క్షక్షసాధింపు మానుకోవాలని హితవు పలికారు.

వినికిడి యంత్రాల అందజేత

అనంతపురం వైద్యం మార్చి 3 ప్రభాతవార్త

ప్రపంచ వినికిడి దినోత్సవం సందర్భంగా రాష్ట్రీయ బాల ఆరోగ్య కేంద్రం కార్యక్రమం జిల్లా త్వరిత చికిత్స కేంద్రం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి అనంతపురం లో జిల్లా వైద్యశాఖ అధికారి , సూపరింటెండెంట్ ఆధ్వర్యంలో ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్. జి. నారాయణస్వామి బర్త్ డిఫెక్ట్ మాసోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి విచ్చేసిన వినికిడి లోపం గల బాల బాలికలకు వారి తల్లిదండ్రులకు పుట్టుకతో వచ్చు లోపాలపై అవగా హన కల్పించి అనంతరం వినికిడి లోపం గల 11 మంది పిల్లలకు వినికిడి యంత్రాలను అందించామని డా" నారాయణస్వామి పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ త్వరిత చికిత్స కేంద్రం లో అప్పుడే పుట్టిన బిడ్డ నుంచి 19 సంవత్సరాల వయసు గల బాల బాలికలకు పుట్టుకతో వచ్చు లోపాలను త్వరితంగా సకాలంలో గుర్తించి వారికి అవసం మైన చికిత్సలు, వినికిడి యంత్రాలు , రిహబిలిటేషన్ ఇవ్వడం జరుగుతోందన్నారు . ఈ కార్యక్రమం ప్రారంభమైన 2017 సంవత్సరం నుంచి ఈ చికిత్స కేంద్రం నందు 4298 పిల్లలకు వినికిడి లోప సమస్య ఉన్నట్లు గుర్తించి అందులో బెరా పరికరం ద్వారా 1937 మందిని ,పి టి ఏ పరికరం ద్వారా 1337 మందిని , ఓఏఈ ద్వారా 974 మందిని పరీక్షించడం జరిగినదని తెలిపారు .ఈ ఏడాదిలో పుట్టుకతో వినికిడి లోపం గల 344 మంది పిల్లల ను గుర్తించి 11 మంది పిల్లలకు ఒక్కొక్కరికి రూపాయలు 1800 0 విలువ గల వినికిడి నివారణ యంత్రాలు ఉచితంగా అందించ ాము. అంతేకాకుండా ఐదేళ్ల లోపు వయస్సు గల తీవ్ర మైన వినికిడి లోపం గల ఇద్దరు పిల్లలకు ఉచితంగా ఎన్టీఆర్ వైద్య సేవ ద్వారా కాక్లియర్ ఇంప్లాంటేషన్ అనే సర్జరీ చేయించి వినికిడి లోపాన్ని నివారించామని పేర్కొన్నారు. అనంతరం డా. రాజేష్ కుమార్ మాట్లాడుతూ జిల్లా త్వరిత చికిత్స కేంద్రం పుట్టుకతో వచ్చు లోపాలు గల పిల్లలకు సకాలంలో చికిత్సలు అందించడం ద్వారా ఎంతో మంది పిల్లలను శాశ్వత వికలాంగులు కాకుండా నివారిస్తు న్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిఈ ఐ సి మేనేజర్ రజిత, చిన్న పిల్లల వైద్య నిపుణులు డాక్టర్. శ్రీవిద్య ,ఆడియాలజిస్ట్ గీత, మరియు సిబ్బంది పాల్గొన్నారు.

వినికిడి యంత్రాలను అందజేస్తున్న వైద్యులు

ఎమ్మెల్సీ ఎన్నికపై ఏపీటీఎఫ్-1938 హర్షం

అనంతపురం న్యూటౌన్, మార్చి 3 ప్రభాతవార్త

ఏపీటీఎఫ్-1938, ఉపాధ్యాయ సంఘాలు బలపరిచిన ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా పీఆర్‌టియు నేత డా.గాదే శ్రీనివాసులు నాయుడు విజయం సాధించడం పట్ల ఏపీటీఫ్-1938 హర్షం వ్యక్తం చేస్తున్నట్లు అనంతపురం జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ నాయక్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆయన విజడానికి ఏపీటీఎఫ్-1938 సీనియర్ నాయకులు, రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, ఉత్తరాంధ్ర అన్ని జిల్లాల జిల్లా, రాష్ట్ర నాయకులు అహర్నిశలు శ్రమించి ఏపీటీఎఫ్-1938 మద్దతుతో విజయం సాధించారన్నారు. నూతన ఎమ్మెల్సీకి జిల్లా తరుపున శుభాకాంక్షలు తెలియజేశారు.

రాష్ట్ర బడ్జెట్ పట్ల ఎస్ సి సెల్ అధికార ప్రతినిధి గంజి నరేష్ ప్రశం

రాప్తాడు రూరల్ మర్చి 2 ప్రభాత వార్త : రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన తాజా బడ్జెట్ అభివృద్ధి దిశగా గొప్ప అడుగు అని రాప్తాడు నియోజకవర్గం ఎస్ సి సెల్ అధికారిక ప్రతినిధి గంజి నరేష్ అన్నారు. అన్ని వర్గాలను సమానంగా ప్రోత్సహిస్తూ, సంక్షేమానికి పెద్దపీట వేసిన బడ్జెట్ ఇది అని పేర్కొన్నారు. ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాల అభివృద్ధి కోసం విపులమైన నిధులను కేటాయించడం అభినందనీయమన్నారు. ప్రభుత్వ ప్రణాళికల్లో ప్రజా సంక్షేమం కీలకంగా నిలవడం, గ్రామీణాభివృద్ధి, విద్య, వైద్యం, ఉపాధి రంగాలకు కేటాయింపులు పెరగడం ద్వారా రాష్ట్రంలో సమగ్ర ప్రగతి సాధ్యమవుతుందన్నారు. ఎన్నికల హామీలను నెరవేర్చేలా పథకాలకు సముచితంగా నిధులు కేటాయించడం ప్రభుత్వ నిబద్ధతకు నిదర్శనం అని గంజి నరేష్ తెలిపారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా రూపొందించిన ఈ బడ్జెట్ విపక్షాల నోరు మూయించేలా ఉందని అన్నారు. విమర్శలకు ఆస్కారం లేకుండా ప్రజలకు ప్రత్యక్షంగా లబ్ధి చేకూరే విధంగా రూపొందిన బడ్జెట్‌పై ప్రజల నుంచి విశేష స్పందన వస్తోందని చెప్పారు. అభివృద్ధి, సంక్షేమం సమతుల్యంలో కొనసాగిస్తూ, రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న ముఖ్యమంత్రి ధీరతను కొనియాడారు.

రైతు సేవా కేంద్రాలను తనిఖీ చేసిన గుత్తి వ్యవసాయ సంచాలకులు

రికార్డులను పరిశీలిస్తున్న దృశ్యం.

మందులను తనిఖీ చేస్తున్న వ్యవసాయ అధికారులు.

శింగనమల మార్చి 3 ప్రభాతవార్త

మండల పరిధిలోని కల్లుమడి. తరిమెల రైతు సేవా కేంద్రాలను సోమవారం గుత్తి వ్యవసాయ సంచాలకులు లీ. వెంకట రాముడు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన ఆపేర్ రైతు రిజిస్ట్రేషన్ ప్రాసెస్ ని పరిశీలించారు.తదుపరి తరిమెల గ్రామంలోని భైరవ ఫర్టిలైజర్, నిత్యశ్రీ ఆగ్రో ఏజెన్సీ ఎరువుల దుకాణాలను తనిఖీ చేసి, నిత్య శ్రీ ఆగ్రో ఏజెన్సీ లోని 365309 రూపాయలు విలువ చేసే (బయో స్టిములంట్) లను నిలుపుదల చేశారు.అయనవెంట మండల వ్యవసాయ అధికారి ఎన్ . అన్వేష్ కుమార్, కల్లుమడి, తరిమెల రైతుసేవా కేంద్రాల వ్యవసాయ సిబ్బంది నవీన్, ఆది నారాయణ పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయాన్ని రైతులు సద్వినియోగం చేసుకునేలా చూడాలి

- జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్

అనంతపురం కలెక్టరేట్, మార్చి 3 ప్రభాతవార్త

ప్రకృతి వ్యవసాయాన్ని రైతులు సద్వినియోగం చేసుకునేలా చూడాలని, ఇందుకు క్షేత్రస్థాయిలో అధికారులు చిత్తశుద్ధితో పని చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ ఆదేశించారు. సోమవారం అనంతపురం కలెక్టరేట్‌లోని రెవెన్యూ భవనంలో ప్రకృతి వ్యవసాయంలో ఖరీఫ్ యాక్షన్ ప్రణాళికపై జిల్లా స్థాయి వర్క్‌షాపు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం చేసే వారు ఆర్థికంగా సామాజి కంగా బాగుపడాలన్నారు. ప్రైమరీ సెక్టర్‌లో రాష్ట్ర దేశ స్థాయిలో జిల్లా పేరుపొం దిందని, ఈ సెక్టార్‌లో ఉత్తమమైన అధికారులు వున్నారని ఇందుకు చాలా సంతోషంగా వుందని మంచి అధికారుల నాయకత్వంలో ముందుకు వెళుతు న్నామన్నారు.

మండలాల్లో వ్యవసాయ ఉద్యాన అధికా రులు వుండడం శుభసూచకమని రైతులందరూ సద్వినియోగం చేసుకో వాలన్నారు. సచివా లయం ఉద్యోగులు క్షేత్రస్థాయిలో వచ్చే కొత్త రకాల సమస్యలను నాణ్యతగా పరిష్కరించాలన్నారు.

ప్రకృతి వ్యవసాయంలో ఖరీఫ్ యాక్షన్ ప్రణాళిక బాగుందని ప్రణాళిక ప్రకారం పనిచేయాలన్నారు. ఉరవకొండ మండలంలో మూడు గ్రామాల్లో, గుత్తి మండ లంలో మూడు గ్రామాల్లో ఇంటగ్రేటెడ్ ఫార్మింగ్ క్లస్టర్లను ఏర్పాటు చేయడం జరుగుతోందని రైతులు సద్వినియోగం చేసుకునేలా చూడాలని కలెక్టర్ తెలియచేశారు. ఈ సమావేశంలో ప్రకృతి వ్యవసాయం డిపిఎం లక్ష్మీనాయక్, జిల్లా వ్యవసా యశాఖ అధికారి ఉమా మహేశ్వరమ్మ, జిల్లా ఉద్యానశాఖ డిడి నరసింహారావు, డిఆర్‌డిఏ పిడి ఈర్వ రయ్య, జిల్లా సరికల్లర్ డిడి, డిఆర్‌డిఏ ఏపిఎంలు, ఏరియా కో ఆర్డినేటర్లు, వ్యవసాయ, ఉద్యాన, ఆయా శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్

హాజరైన అధికారులు

కూటమి ప్రభుత్వానికి మున్సిపల్ కార్మికుల సమస్యలు పట్టవా...!!

ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజారెడ్డి

అనంతపురం మార్చి 3 ప్రభాతవార్త

మున్సిపల్ కార్మికులందరికీ ఒకటే వేతనం 26,000 ఇవ్వాలి, స్కూల్ స్వీపర్ వాచ్మెన్ లకు కనీస వేతనం 15000 ఇవ్వాలి....ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ తిగిగేది ఆధ్వర్యంలో మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని రాష్ట్రవ్యాప్త పిలుపులో భాగంగా సోమవారం అనంతపురం కలెక్టెట్ కార్యాలయం దగ్గర దాదాపు రెండు గంటలపాటు ధర్నా కార్యక్రమం చేయడం జరిగింది. ఈ ధర్నా కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి జే రాజారెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాకముందు మున్సిపల్ కార్మికుల సమస్యలు అధికారులకు వచ్చిన వెంటనే పరిష్కరిస్తామని ప్రతిపక్షంలో ఉన్నప్పుడు హామీ ఇవ్వడం జరిగింది. సుమారు అధికారులకు వచ్చి 9 నెలలు గడుస్తున్న ఏమాత్రం మున్సిపల్ కార్మికుల సమస్యలపై మాట్లాడిన పాపను పోలేదు. అసెంబ్లీ సమావేశాల్లో ఎక్కడ కూడా కార్మికుల గురించి మాట్లాడిన పూసే లేదు, కార్మికులకు ఏమాత్రం బడ్జెట్ కేటాయించడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాం. చంద్రబాబు నాయుడికి ఏమాత్రం చిత్తశుద్ధి ఉంటే గతంలో సమ్మె చేస్తుంటే కార్మికుల టెంటు దగ్గరకు వచ్చి అధికారులకు వచ్చిన వెంటనే మీ సమస్యలు అన్ని పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. తక్షణమే సమ్మెలో ఇచ్చిన గెజిట్ డిమాండ్లను తక్షణమే అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది. అదేవిధంగా పవన్ కళ్యాణ్ అధికారులకు వచ్చిన వెంటనే రాష్ట్రంలో సమస్యలు లేకుండా చేస్తామన్నటువంటి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కేవలం దేవాలయాలకు బిజెపి పెద్దలకు భజన చేస్తున్నారు. నారా లోకేష్ రెడ్ బుకు అమలులో బిజీగా ఉన్నారు. మున్సిపల్ శాఖ నే మున్సిపల్ కార్మికులకు వేతనాలు ఇవ్వాలి.ప్రజా సమస్యలు కార్మిక సమస్యలు గాలికి వదిలేసిన ప్రభుత్వం ఏదైనా ఉందంటే కూటమి ప్రభుత్వమని ప్రజలు చర్చించుకుంటున్నారు. పరిశుద్ధ కార్మికులకు కసువు వుడ్చండి, కాలువలు తీయండి అని అధికారులు ఆదేశిస్తారు, పనిచేసేందుకు పనిముట్లు ఇవ్వకపోతే ఏ విధంగా పనిచేస్తారని మున్సిపల్ అధికారులు ప్రశ్నించారు..?? అదేవిధంగా స్కూల్ స్వీపర్ వాచ్మెన్ లకు రూ.4000 వేతనం ఇస్తున్నారు 5 నెలలుగా పెండింగ్ పెట్టారు, జీతాలు ఇవ్వకుంటే ఏవిధంగా పని చేస్తారని మున్సిపల్ అధికారుల ను ప్రశ్నించారు..?? స్కూల్ స్లీపర్ వాచ్మెన్ జీతాలు పెట్టకు ండా నిర్లక్ష్యం వహిస్తున్న అధికారులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని, వారికి కనీస వేతనం రూ.15000 ఇవ్వాలని, వారిని ఫుల్ టైం కంటెంట్ సి వర్కర్స్ గా గుర్తించాలని, ఇంజనీరింగ్ కార్మికులకు కనీస వేతనం రూ.26,000 ఇవ్వాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందరికీ వర్తించాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, కార్మికులకు పని భారం తగ్గించాలని, అనంతపు రంలో రోజురోజుకు జనాభా పెరుగుతుంది. జనాభా పెరుగుదల దృష్టిలో పెట్టుకుని కార్మికుల సంఖ్యను పెంచే విధంగా ము న్సిపల్ అధికా రులు ఎమ్మెల్యే గారు కలెక్టర్ అటువైపు అడు గులు వేయాలని చెప్పడం జరిగింది. ఈనెల 11వ తేదీన అసెంబ్లీ కార్యాలయం దగ్గర పెద్ద ఎత్తున ధర్నా కార్యక మం కు పిలుపునివ్వడం జరిగింది. తక్షణమే ప్రభుత్వం దిగివచ్చి కార్మికుల సమస్యలను పరిష్కరి స్తామని హామీ ఇవ్వాలి లేని పక్షంలో 11వ తేదీన పెద్ద ఎత్తున కార్మికుల ందరూ కలుపుకొని ధర్నా కార్యక్రమం చేస్తామని తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏపీ మున్సి పల్ వర్కర్స్ యూ నియన్ జిల్లా కార్యదర్శి ఎస్ రాజేష్ గౌడ్, ఏఐటియుసి నగర ప్రధాన కార్యదర్శి వి కృష్ణుడు, మున్సిపల్ యూనియన్ జిల్లా అధ్యక్షులు జి చిరంజీవి, డిప్యూటి జనరల్ సెక్రెటరీ నరసయ్య, కోశాధికారి వేణుగోపాల్, జిల్లా సమితి సభ్యులు తిరుమలయ్య నాయుడు ప్రసాద్, ఎర్రప్ప, హసేన్, చిన్నా, రామాంజ నేయులు మున్సిపల్ యూనియన్ నాయకులు శివ, కుల్లారె డ్డి, లక్ష్మీ నారాయణ, శంకర,తిమ్మప్ప సాయి మల్లీ, కాంతమ్మ, వరలక్ష్మి కాంతమ్మ, చాంద్ భాషా, వాసు కార్తీక్ తదితరులు పాల్గొనడం జరిగింది.

ధర్నా నిర్వహిస్తున్న మున్సిపల్ కార్మికులు

సీఎం చంద్రబాబు ఆలోచన తీరు మారాలి

వైసీపీ వారికి మేలు చేయొద్దు అనడం సరికాదు - పార్టీలకు అతీతంగా సంక్షేమం అందించిన ఘనత వై ఎస్ జగన్ ది - నగర మేయర్ మహమ్మద్ వసీం

అనంతపురం మార్చి 3 ప్రభాతవార్త

అనంతపురంవైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి డైరెక్ట్‌గా కానీ, ఇన్ డైరెక్ట్‌గా కానీ పనులు చేసే పరిస్థితి ఏ స్థాయిలో కూడా రాకూడదు అంటూ ముఖ్యమంత్రి హోదాలో ఉన్న చంద్రబాబు నాయుడు మాట్లాడటం తగదని ఆయన ఆలోచన తీరు మారాలని నగర మేయర్ మహమ్మద్ వసీం సూచించారు. తన క్యాంపు కార్యాలయంలో సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి పదవిలో ఉన్న వ్యక్తి పార్టీలకు,కులాలకు,మతాలకు అతీతంగా పారదర్శకంగా వ్యవహరించాలన్నారు.నేడు అందుకు భిన్నంగా కూటమి పాలనలో అంబేద్కర్ రాజ్యాంగం కాకుండా రెడ్ బుక్ రాజ్యాంగ పాలన కొనసాగుతోందన్నారు.గత ఐదేళ్ళ వైసీపీ పాలనలో నాటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డిగారు కులాలు మతాలు పార్టీలకు అతీతంగా అర్హత ప్రామాణికంగా డిబిటి, నాన్ డీబీటీ ద్వారా రూ.4 లక్షల కోట్లు నేరుగా లబ్దిదారుల అకౌంట్ లలో నగదు జమచేసారన్నారు.నేడు అందుకు భిన్నంగా వైసీపీ వారికి మేలు జరగకూడదు అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చెప్పడం సరైంది కాదన్నారు. వైసీపీ కుటుంబ సభ్యులు కూడా ప్రభుత్వానికి పన్నులు చెల్లిస్తారని కొందరికి మాత్రమే పథకాలు ఇస్తాననడం ఎంతవరకు సమంజసం అన్నారు. గత ఎనిమిది నెలల నుంచి పూర్తిస్థాయి బడ్జెట్ పెట్టలేదంటూ అందుకే సూపర్ సిక్స్ హామీలు నెరవేర్చలేకపోయామన్నారు. ఇటీవల పూర్తిస్థాయి బడ్జెట్ ప్రవేశపెట్టడంతో సూపర్ సిక్స్ హామీలు అమలు చేస్తారని బడ్జెట్ పై ప్రజలు ఆశలు పెట్టుకున్నారని అయితే బడ్జెట్ లో కేటాయింపులు చూసి ప్రజలకు నిరాశ కలిగించి దన్నారు. సూపర్ సిక్స్ తోపాటు 143 హామీలను ఇచ్చి అధికా రంలోకి రాగానే ఏ ఒక్క హామీని అమలు చేయకుండా పరిపాలన కొనసాగుతున్న తీరు ప్రజలం తా గమనించాలన్నారు. బడ్జెట్ లో కోతలు చూస్తుంటే వైసీపీ శ్రేణులకు సంక్షేమ పథకాలను దూరం చేసే ప్రయత్నం జరుగుతోందేమో అన్న అనుమానాలు సీఎం చంద్రబాబు నాయుడు మాటలు చూస్తే తెలుస్తుందన్నారు.గతంలో ముఖ్యమంత్రి గా పని చేసిన దివంగత మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి హయాంలో సిఎమ్ఆర్ఎఫ్ నిధులు ఎక్కువగా టీడీపీ నేత ఎర్రబెల్లి దయాకరరావు పొందారని,వైఎస్ జగన్మోహన్ రెడ్డి హయాంలో కూడా అన్ని పార్టీల వారికి సంక్షేమ పథకాలు అందించి ఎన్నికల వరకే రాజకీయాలు అన్న రీతిలో వ్యవహరించారన్నారు.ఇప్పటికైనా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తన వ్యాఖ్యలు వెనక్కు తీసుకుని ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను అన్ని వర్గాలకు అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.సమావేశంలో కార్పొరేటర్లు సైఫుల్లా బేగ్,కమల్ భూషణ్,వైసీపీ నాయకులు కుళ్లాయి స్వామి తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న మేయర్

ఎస్సీ హాస్టలలో మౌలిక వసతులు కల్పించండి

శింగనమల మార్చి 3 ప్రభాతవార్త నియోజకవర్గ వ్యాప్తంగా ఎస్సీ హాస్టలలో మౌలిక వసతులు కల్పించాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోల బాల వీరాంజనేయ స్వామి కి కి వినతి పత్రం అంద జేసిన బండారు కుళ్ళాయప్ప. సోమవా రం దళిత సంఘాల ఆధ్వర్యం లో అమరావతి సచివాలయంలో సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోల బాల వీరాంజనేయ స్వామి ని కలిసి వినతపత్రం ఇవ్వడంతో పాటు అనంతపురం జిల్లాలోని. సింగనమల నియోజకవర్గం లోని బాలికలు బాలుర సాంఘిక సంక్షేమ హాస్టల్లో మౌలిక వసతులు కల్పించాలని ఖాళీగా ఉన్న వార్డెన్ మరియు నాన్ టీచింగ్ పోస్టులను భర్తీ చేయాలని, సాంఘిక సంక్షే మ శాఖ సంబంధించిన భవనాలను కాపాడాలని, నూతన భవనలను ఏర్పా టు చేసి ఉన్నత విద్య చదువుకునేందుకు ఎస్సీ విద్యార్థులకు న్యాయం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కన్వీనర్ డా. చెన్నోళ్ల తిరుపాలు, ఎస్సీ ఎస్టీ పరిరక్షణ సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బండారు కుల్లాయప్ప, జిల్లా అధ్యక్షులు లింగమయ్య తదితరులు పాల్గొన్నారు.

వినతి పత్రం అందజేస్తున్న దృశ్యం

ఆక్రమిత జగనన్న కాలనీలపై చర్యలు తీసుకోండి

సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు డి చిన్నప్ప యాదవ్

శింగనమల మార్చి 3 ప్రభాతవార్త ఆక్రమిత జగనన్న కాలనీలపై చర్యలు తీసుకోవాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చిన్నప్ప యాదవ్ డిమాండ్ చేశారు.మండల కేంద్రంలోని జగనన్న కాలనీలో అక్రమంగా ఆక్రమించుకుంటున్నారని, ఆక్రమణదారులపై చర్యలు తీసుకోవాలని, భారత కమ్యూని స్టు పార్టీ సిపిఐ కార్యవర్గ సభ్యులు చిన్నప్ప యాదవ్ ఆధ్వర్యంలో తహసీల్దార్ బ్రహ్మయ్యకు వినతి పత్రం సమర్పించారు, ఈ సందర్భంగా చిన్నప్ప యాదవ్ మాట్లాడుతూ గత వైయస్సార్ ప్రభుత్వ హయాంలో జగనన్న కాలనీని ఏర్పాటు చేసి లబ్ధిదారులకు ఇళ్ల స్థలాలు మంజూరు చేశారని, ఇప్పుడు జగనన్న కాలనీలు పూర్తిగా ఆక్రమణలకు గురయ్యాయని, తక్షణమే అధికారులు స్పందించి ప్లాట్లు. రోడ్లు సర్వే చేయించి, ప్రభుత్వ సొమ్ము ఆక్రమణలకు గురి కాకుండా చూడాలన్నారు, జగనన్న కాలనీలో ప్రభుత్వ మిగులు స్థలాలు ఉన్నాయని, ఇల్లు లేని నిరుపేదలను గుర్తించి ఇ

రాష్ట్రంలోనే మోడల్ ఆసుపత్రిగా తీర్చిదిద్దాలన్నదే సంకల్పం..!

- కార్పొరేట్‌కు ధీటుగా అభివృద్ధి చేయాలన్న మంత్రి ఆదేశాలతోనే పర్యటన - సూపర్ స్పెషలిస్టులు కూడా రోగులకు అందుబాటులో ఉండేలా చర్యలు - వచ్చే 2, 3 నెలల్లోనే ఆధునికీకరణకు వడివడిగా అడుగులు వేస్తున్నాం - డైరెక్టర్ ఆఫ్ సెకెండరీ హెల్త్ జాయింట్ కమీషనర్ డాక్టర్ రమేష్ కిషోర్ - ఏపీ స్కాక్స్ డైరెక్టర్, ఇతర అధికారులతో కలిసి ప్రభుత్వాసుపత్రి సందర్శన

ఉరవకొండ, మార్చి 3 ప్రభాతవార్త

ఉరవకొండ ప్రభుత్వ ఆసుపత్రిని అన్ని సౌకర్యాలతో రాష్ట్రం లోనే మోడల్ ఆసుపత్రిగా తీర్చిదిద్దాలని రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ సంక ల్పించారని అందులో భాగంగానే మంత్రి, హెల్త్ స్పెషల్ సెక్రెటరీ క్రిష్ణబా బు, హెల్త్ డైరెక్టర్ సిరి ఆదేశాల మేరకు తమ పర్యటన కొనసాగుతోందని డైరెక్టర్ ఆఫ్ సెకెండరీ హెల్త్ జాయింట్ కమీషనర్ డాక్టర్ రమేష్ కిషోర్ అన్నా రు. సోమవారం ఆయన ఉరవకొండ పట్టణంలోని 50 పడ కల ప్రభు త్వ ఆసుపత్రిని ఏపీ స్కాక్స్ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ ప్రసన్న సీనియర్ ఫార్మసీ అధికారి పురుషోత్తం, బయో మెడికల్ ఇంజనీర్ సందీప్‌రె డ్డి, గైనికాలజిస్టు డాక్టర్ స్వప్న సింధు తదితరులతో కలిసి సందర్శించారు. డీసీహెచ్ఎస్ డాక్టర్ పాల్ రవికుమార్‌తో కలిసి అన్ని విభాగాలను క్షుణ్ణంగా పరిశీలించిన ఆయన రోగులతో మాట్లాడి ఇక్కడ అం దుతున్న వైద్య సేవలపై ఆరా తీశారు. వైద్యాధికారి డాక్టర్ ఎన్.వి.ఎస్. చౌదరి, ఇతర వైద్యులు, సిబ్బందితో ప్రత్యే కంగా సమావేశం నిర్వహించి పలు సూచనలు చేశారు. అనంతరం డైరెక్టర్ ఆఫ్ సెకెండరీ హెల్త్ జాయింట్ కమీషనర్ డాక్టర్ రమేష్ కిషోర్ మీడియాతో మాట్లాడుతూ ఆసుపత్రిని కార్పొరేట్ ఆసుపత్రికి ధీటుగా సౌకర్యాలను మెరుగుపర్చడానికి ఎంత బడ్జెట్ అవసరమవుతుందో అవగా హనకు రావడానికి తమ పర్యటన కొనసాగు తోం దన్నారు. ప్రస్తుతం ఉన్న 50 పడకలకు తగ్గట్టుగానే సర్జన్లు, గైనికాలజిస్టు, ఆర్థోపెడీషియన్, ఈ అండ్ టీ, ఆప్తమాలజిస్టు, ఆనస్తీషియన్, జనరల్ డాక్టర్లు ముగ్గురు, సూపర్‌నెంట్ ఉన్నారని పీడియాట్రిక్ సర్జన్, ఫిజీషియన్

రోగులతో మాట్లాడుతున్న డైరెక్టర్ ఆఫ్ సెకెండరీ హెల్త్ జాయింట్ కమీషనర్ డాక్టర్ రమేష్ కిషోర్ బృందం

వైద్యులకు సూచనలు ఇస్తున్న డైరెక్టర్ ఆఫ్ సెకెండరీ హెల్త్ జాయింట్ కమీషన ర్ డాక్టర్ రమేష్ కిషోర్, ఏపీ స్కాక్స్ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ ప్రసన్న తదితరులు

ఎండీ వైద్యులు అవసరమ వుతా రన్నారు. ఇక్కడ ప్రతిరోజూ 400 నుండి 450 వరకు ఓపీ ఉంటోందని అం దుతున్న వైద్య సేవలపై రోగులు సంతృప్తిగా ఉన్నారన్నారు. మోడల్ ఆసు పత్రిగా తీర్చిదిద్దిన తరువాత ఆసుపత్రికు సూపర్ స్పెషలిస్టులు కార్డియా లజిస్టు, న్యూరాలజిస్టు, సెఫ్రలజిస్టులను వారానికి ఒకసారి లేదా, నెలకు రెండు సార్లు ప్రజలకు అందుబాటులో ఉండేలా చర్యలు చేపడుతున్నా మ న్నారు. ఆసుపత్రి ఆధునికీకరణ పనులు మరో 2, 3 నెలల్లోనే పూర్తి చేయా లని, అవసరమైతే మరోక భవనం నిర్మించడానికి శరవేగంగా చర్యలు తీసుకో వడం జరుగుతుందని డైరెక్టర్ ఆఫ్ సెకెండరీ హెల్త్ జాయింట్ కమీషనర్ డాక్టర్ రమేష్ కిషోర్ మీడియాకు వివరించారు. అనంతరం ఆయన వైద్యులు, సిబ్బందితో ప్రత్యేక సమావేశం నిర్వహించి పలు సూచనలు చేశారు.

నేటి నుండి చంద్రమౌళీశ్వరుని బ్రహ్మోత్సవాలు

- నూతన రంగులతో శోభాయమానంగా తయారైన గవిమఠం - నేటి రాత్రి కంకణాధారణతో బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ

ఉరవకొండ, మార్చి 3 ప్రభాతవార్త

ప్రసిద్ధ గవిమఠ సంస్థానంలో కొలువైన చంద్రమౌళీశ్వరస్వామి బ్రహ్మో త్సవాలు స్వస్తిశ్రీ క్రోధినామ సంవత్సరం పాల్గుణ శుద్ధ పంచమి మంగళ వారం (నేటి) నుండి ప్రారంభం కానున్నాయి. వా రం రోజులపాటు కొనసాగే ఉత్సవాలకు గవిమఠం పీఠాధిపతి జగద్గురు చెన్నబసవరాజేంద్ర స్వామి ఆదేశాల మేరకు మఠం దేవా దాయ ధర్మాదాయశాఖ సహాయ కమీషనర్ కె.రాణి అన్ని ఏర్పాటు చేశారు. మంగళవారం రాత్రి 9 గంటలకు కంకణా ధారణతో ఉత్స వాలకు అంకురార్పణ జరుగనుంది. బ్రహ్మోత్సవాల సందర్భంగా మఠానికి నూతన రంగులు వేయించి శోభాయమానంగా తీర్చిదిద్దారు. బ్రహ్మోత్స వాలకు రాష్ట్ర వ్యాప్తంగానే కాకుండా, తెలంగాణ, కర్నాటక ప్రాంతం నుంచి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సహాయ కమీ షనర్ కె.రాణి అవసరమైన ఏర్పాట్లు చేపట్టారు. బ్రహ్మోత్సవాల్లో భాగంగా 4న కంకణధారణం, 5న నాగాభరణ ఉత్సవం, 6న నెమలి వాహనోత్సవం, 7న పీఠాధిపతుల అడ్డపల్లకీ ఉత్సవం, రాత్రి ఐరా వత వాహనోత్సవం, 8న మహాగణరాధన, రాత్రి బసవేశ్వర వాహ నోత్సవం, 9న మహారథోత్సవం, 10న లం కాదహనము, 11న అశ్వ వాహ నోత్సవం, వసం తోత్సవంతో ఉత్సవాలు ముగియనున్న విషయం తెలిసిందే.

మఠం ఆవరణలో చలువ పందిళ్లు వేసిన దృశ్యం

8వ పీఠాధిపతి జగద్గురు చెన్నబసవరాజేంద్రస్వామి

ఉత్తరాధికారి డాక్టరు కరిబసవరాజేంద్రస్వామి

పంటల నమోదు పకడ్బందీగా నిర్వహించండి

- అధికారులతో జిల్లా అసిస్టెంట్ కలెక్టర్ బి.వినూత్న - రెండు గ్రామాల్లో రబీ పంటల నమోదు క్షేత్ర పరిశీలన

ఉరవకొండ, మార్చి 3 ప్రభాతవార్త

క్షేత్ర సిబ్బంది పంట నమోదును పకడ్బందీగా నిర్వహించాలని అసిస్టెంట్ కలెక్టర్ బి.వినూత్న ఆదేశించారు. 2024 రబీ పంటల నమోదు సూపర్ చెక్ లో భాగంగా సోమవారం మండల పరిధిలోని పెద్దముష్టూరులో గ్రామంలో చిన్న హనుమప్ప అనే రైతు పొలాన్ని, రాకెట్ల గ్రామంలో రైతు ఉదయలక్ష్మి పొలాన్ని సందర్శించి పంట నమోదు రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా పంట నమో దు, రికార్డుల నిర్వహణ తదితర అంశాలను స్థానిక వ్యవ సాయాధికారి శుభకర్‌తో తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అసిస్టెంట్ కలెక్టర్ బి.వి నూత్న మాట్లాడుతూ రైతులు సాగుచేసిన ప్రతి పంటను తప్పక నమో దు చేయాలన్నారు. క్షేత్రస్థాయిలోనూ, రికార్డుల్లోనూ పంట నమోదు వివరా ల్లో తేడాలు లేకుండా చూసుకోవాలన్నారు. పంట నమోదులో ఏవైనా పొర పాట్లు జరిగితే రైతులు నష్టపోవాల్సి వస్తుందని జాగ్రత్తగా పని చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవ సాయాధికారి కార్యాలయం ఏవో బాలానాయక్, ఏఈఓ భరత్‌రాజ్, వీఆర్ వో అరుణ, ఆర్ఎస్‌కే సిబ్బంది భీమేష్, రాధిక, రాంమూర్తి తదితరులు పాల్గొన్నారు.

రబీ పంటల నమోదును పరిశీలిస్తున్న అసిస్టెంట్ కలెక్టర్ బి.వినూత్న

అధికారులకు సూచనలు ఇస్తున్న అసిస్టెంట్ కలెక్టర్ బి.వినూత్న

సంజీవరెడ్డి స్టేడియం జిల్లా కలెక్టర్ పర్యవేక్షణలో స్పోర్ట్స్ అథారిటీ ఆధీనంలో ఉండాలి

అనంత క్రికెట్ అసోసియేషన్ కార్యాలయం ధ్వంసం దుర్మార్గమైన చర్య

అనంతపురం, మార్చి 3, ప్రభాత వార్త బ్యూరో

అనంతపురం నగరంలో 60 సంవత్సరాలకు పైగా చరిత్ర కలిగిన నీలం సంజీవరెడ్డి స్టేడియంను వెంటనే ప్రభుత్వము స్పందించి అన్ని క్రీడలు ఉచితంగా ఆడుకునే విధంగా చూడాలని క్రీడాకారులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా క్రీడలు ఆడే విధంగా చర్యలు తీసుకోవాలని లేకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని క్రీడాకారులందరూ రోడ్ ఎక్కుతామని ఆంధ్రప్రదేశ్ ఒలంపిక్ ఆసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వెటర్న్స్ క్రికెట్ ఆసోసియేషన్ అధ్యక్షులు మచ్చా రామలింగారెడ్డి హెచ్చరించారు. మంగళవారం తనను కలిసిన విలేకరులతో ఆయన మాట్లాడుతూ జిల్లాలోని ప్రజాప్రతినిధులు, జిల్లా కలెక్టర్,జిల్లా ఎస్పీ వెంటనే చొరవచూపి సంజీవరెడ్డి స్టేడి యం సమస్యను వారం లోపు పరిష్కరించాలని పరిష్కరించకపోతే పోరాటం తప్పదని ఇప్పటికే సమస్య ను రాష్ట్ర హోం మంత్రి అనిత దృష్టికి సమస్య ను తీసుకెళ్లామని మచ్చా రామలింగారెడ్డి అన్నారు . అనంతపురం నగరానికి ఉన్న ఏకైక స్టేడియం సంజీవరెడ్డి స్టేడియం అని గతంలో ఎన్నడూ లేని విధంగా ఇప్పుడు పోలీసులు విచిత్రంగా వ్యవహరిస్తున్నారని క్రీడలే ఉండకూడదు అన్నట్లు మాట్లాడుతున్నారని ఇది మంచి పరిణామం కాదని మచ్చ రామలింగారెడ్డి అన్నారు పోలీసుల దగ్గరుండి జిల్లా క్రికెట్ అసోసియే షన్ కార్యాలయాన్ని ధ్వంసం చేసి అందులోని ఫర్నిచర్ ని పడేయడమేంటని ఇది దేనికి సంకేతం అని మచ్చ రామలింగారెడ్డి నిలదీశారురాత్రికి రాత్రి వాలీబాల్ కోర్టుని జెసిబిలు పెట్టి తొలగించడం ఏంటని వాలీబాల్ క్రీడాకా రులు సొంత డబ్బుతో ఏర్పాటు చేసుకున్న కోర్టులను ధ్వంసం చేయడ మేంటని వీటిపై వెంటనే విచారణ జరిపి ప్రభుత్వము పోలీస్ అధికారులు చర్యలు తీసుకోవాలని మచ్చా రామలింగారెడ్డి డిమాండ్ చేశారు .పోలీసులు ట్రైనింగ్ చేయ డానికి లక్ష్మీ నగర్ ఆనుకొని రెండు మైదానాలు ఉన్నా యని, అదేవిధంగా ఆఫీస్ అనుకోని హాకీ మైదానము, మళ్లీ ట్రైనింగ్ మైదా నం ఉన్నాయని లోపల చాలా మైదానాలు ఉన్నప్పటికీ పోలీసులు కావాలని ట్రైనింగు కు స్టేడియం అవసరముందని చెప్తున్నారని ఇది మంచి చర్య కాదని ప్రభుత్వం స్టేడియం పై పూర్తి స్థాయిలో విచారణ చేస్తే అన్ని విషయాలు బయటకు వస్తాయని మచ్చ రామలింగారెడ్డి అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అప్పటి ముఖ్యమంత్రి నీలం సంజీవరెడ్డి సొంత జిల్లా అనంతపురంలో క్రీడలు అభివృద్ధి చేయాలన్న లక్ష్యంతో రాష్ట్రంలోనే మొట్ట మొదటి సారిగా క్రీడా స్టేడియం ను అనంతపురంలో నిర్మించారు. వెనుకబడ్డ అనంతపురం జిల్లాలోని క్రీడాకారులను జాతీయ అంతర్జాతీయ స్థాయిలో తయారు చేయాలన్న లక్ష్యంతో ఏర్పాటైనదే సంజీవరెడ్డి స్టేడియం. ప్రజలందరికీ ఉపయోగకరంగా ఉండాలని నగరం నడిబొడ్డున స్టేడియంని నిర్మించారు అని మచ్చా రామలింగారెడ్డి తెలిపారు . స్టేడియంలో ఏ క్రికెట్ మ్యాచ్ జరగాలన్న, ఏ క్రీడలు నిర్వహించాలన్న పోలీసులు డబ్బులు వసూలు చేస్తుండడంతో అనంతపురం నగరంలో క్రీడాభివృద్ధి కుంటుపడుతోంది అని మచ్చ రామలింగారెడ్డి అన్నారు.సంజీవరెడ్డి స్టేడియంలో చివరకు వాకింగ్ చేయాలన్న వాకర్ల పేరుతో పోలీసులు డబ్బులు వసూలు చేస్తుండటంతో స్టేడియం సామాన్యుల కు అందుబాటులో లేకుండా తయారైంది. ఒకవైపు ప్రభుత్వం క్రీడలను ప్రోత్సహిస్తామని చెబుతూనే మరోవైపు క్రీడా సంఘాల నుంచి క్రీడాకారుల నుంచి ముక్కు పిండి డబ్బులు వసూలు చేస్తుండడంతో నిజమైనటువంటి క్రీడాకారులు క్రీడాభిమానులు స్టేడియంలో అడుగు పెట్టలేని పరిస్థితి నెలకొంది. గత ప్రభుత్వ హయాంలో ప్రవేశపెట్టిన డబ్బుల వసూలు కార్యక్రమం స్టేడియంలో క్రీడా సంఘాలకు పెద్ద తలనొప్పిగా మారింది. రోజుకొక పోలీస్ అధికారి వచ్చి క్రీడా సంఘాల మీద పెత్తనం చేస్తుండడంతో క్రీడాభివృద్ధి కుంటుపడుతుంది జిల్లాలోని నగరంలోని ప్రజాప్రతినిధులు స్టేడియం పై దృష్టి పెట్టకపో వడంతో పోలీసులు ఇష్టారాజ్యంగా వ్యవహరి స్తున్నారు. ప్రస్తుతం రాయదుర్గం ఎమ్మెల్యేగా ఉన్న కాలవ శ్రీనివాసులు గతంలో అనంతపురం ఎంపీగా పనిచేసిన సమయంలో మహిళా క్రికెట్ అసోసియేషన్ భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేశారు. దేశంలోనే మొట్ట మొదటి మహిళా క్రికెట్ కోసం అనంతపురం సంజీవరెడ్డి స్టేడియంలో భవనం నిర్మించడం జరిగింది. మహిళ క్రీడాకారులకు ఎంతగానో ఉపయోగపడే ఈ భవనాన్ని సైతం ఖాళీ చేయమని పోలీసులు బలవంతం చేస్తున్నారు. సంజీవరెడ్డి స్టేడియంలో అన్ని క్రీడలు జిల్లా కలెక్టర్ పర్యవేక్షణలో క్రీడలు జరిగే విధంగా చర్యలు తీసుకోవాలి. స్టేడియంలో కలెక్టర్ అనుమతులు ఇచ్చే విధంగా ఆదేశాలు ఇవ్వాలి. అని మచ్చ రామలింగారెడ్డి డిమాండ్ చేశారు

మచ్చా రామ లింగారెడ్డి

ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు పేదలందరికీ ఇంటి పట్టాలు ఇవ్వాలి - సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ

పుట్టపర్తి టౌన్, మార్చి3, ప్రభాతవార్త

ఎన్నికల ముందు కూటమి నాయకులు ఇచ్చిన హామీ మేరకు పేదలకు ఇంటి పట్టాలు ఇవ్వాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ డిమాండ్ చేశారు. సోమవారం పట్టణంలోని హనుమాన్ సర్కిల్ నుంచి సిపిఐ జిల్లా కార్యదర్శి వేమయ్య యాదవ్ ఆధ్వర్యంలో భారీ ర్యాలీతో కలెక్టరేట్ కు చేరుకున్నారు. కలెక్టరేట్ ముందు సిపిఐ, రైతు సంఘం నాయకులతో పాటు పేదలు ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ ఎన్నికల ముందు చంద్రబాబు, వైయస్ జగన్ ఒక సెంటు స్థలం ఇస్తే నిర్మించుకోవడానికి ఎవరు ముందుకు రాలేదన్నారు.

తాము అధికారంలోకి వస్తే గ్రామీణ ప్రాంతాల్లో పేదలకు మూడు సెంట్లు, పట్టణాల్లో అయితే రెండు సెంట్లు స్థలం ఇస్తామని హామీ ఇచ్చారన్నారు. అయితే అధికారంలోకి వచ్చి తొమ్మిది నెలలు అవుతున్నా ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు. ఇచ్చిన మాటను నిలబెట్టుకుని ఇంటి పట్టాలతో పాటు గృహ నిర్మాణానికి ఐదు లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా నిరసనలు చేపట్టామని ముఖ్యమంత్రి స్పందించకుంటే రాష్ట్ర వ్యా ప్తంగా ఆందోళనలకు సిద్ధమ వుతామని అవసరమైతే చలో విజయవాడ కార్యక్రమం చేపడతామని హెచ్చరించారు. గతంలో టిడిపి హయాంలో నిర్మించిన అసంపూర్తిగా ఉన్న టిట్కో గృహాలను పూర్తి చేసి పేదలకు అందించాలని డిమాండ్ చేశారు. జిల్లా సిపిఐ కార్యదర్శి వేమయ్య యాదవ్ మాట్లాడుతూ గతంలో వైఎస్ జగన్ ఇంటి పట్టాలు ఎక్కువగా ఆ పార్టీ కార్యకర్తలకు ఇచ్చారని ఆరోపించారు. అనంతరం అందుబాటులో ఉన్న ఆర్డీవో సువర్ణకు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామచంద్రయ్య, జగదీష్, మహిళా సమైక్య రాష్ట్ర కార్యదర్శిలు దుర్గాభవాని, పద్మావతి, వ్యవసాయ సంఘం రాష్ట్ర కార్యదర్శి కేశవరెడ్డి, అధ్యక్షుడు కాటమయ్య తదితరులు పాల్గొన్నారు.

ధర్నా నిర్వహిస్తున్న దృశ్యం

రైతుల కష్టాలు పట్టించుకోని ప్రభుత్వం

పెడచెవిన పెట్టిన అదాని యాజమాన్యం

తాడిమర్రి మార్చి 3(ప్రభాతవార్త)

తాడిమర్రి మండల పరిధిలోని దాడి తోట పెద్దకోట్ల రెవెన్యూ పరిధిలో అదాని హైడల్ విద్యుత్ కర్మగార నిర్మాణం పనులతో చిల్లకొడాయపల్లి గ్రామా నికి చెందిన 12 మంది రైతుల బోరు బావుల్లో వారం రోజుల్లోనే నీరు అడుగంటి పోవడం జరిగింది . దీనికి కారణం అదాని యాజమాన్యం నిర్మా ణం చేపడుతున్న హైడల్ విద్యుత్ కర్మాగారం వల్లే అని చిల్ల కొండయ్య పల్లి గ్రామా ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గతంలో ఎంత కరువు వచ్చిన ప్పటికీ ఈ విధంగా బోరు బావులు ఒక్కసారిగా నీరు అడుగంటి పోవడం ఎప్పుడూ జరగలేదని చిల్ల కొండయ్య పల్లి ప్రజలు వారి ఆవేదన వ్యక్తం చేస్తు న్నారు దాదాపుగా చిల్ల కొండయ్య పల్లి గ్రామంలోని 120 మంది రైతులు దాదాపు 40000 వేల చీని చెట్లు సాగు చేస్తున్నారు.అందులో భాగంగా అంతర్ పంటలో భాగంగా కనకంబరాలు పూలు మరియు టమోటా మిరప అంతర్ పంటలు సాగు చేస్తున్నారు ఈ నేపథ్యంలో చిల్ల కొండయ్య పల్లి గ్రామం చెందిన చెడిపోతుల శివయ్య జోల్లి రెడ్డి నాగార్జున బనగానపల్లి రాజకీయప్ప తదితర రైతులు గతంలో ఉన్న ఒక్క బోరుబావిని వినియోగించి పంట సాగు చేసేవారు ప్రస్తుతం చేపడుతున్న అదాని విద్యుత్ కర్మాగారం వల్ల ఒక్కసారిగా బోరు బావులు నీరు అడుగంటి పోవడం దీనికి కారణం అదాని విద్యుత్ కర్మగారమే అని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు గతంలో 100 నుంచి 300 అడుగుల లోపే బోరు బావులలో నీరు పుష్కలంగా లభించే వని రైతులు తెలుపుతున్నారు ఇటువంటి పరి ణామానికి కారణం అదాని హైడల్ ప్రాజెక్టు అని రైతులు చెబుతున్నారు అలాగే నష్టపోయిన చిలకొండ య్యపల్లి రైతులకు చుట్టూ నీరు ఉన్న ఒక్కసారిగా నీరు తగ్గిపోవడం వల్ల ఆత్మహత్య చేసుకోవాలా వలస వెళ్లి ప్రాణాలను కాపాడుకోవాలా అనే ఆలో చన భావంతో ప్రజలు నివసిస్తున్నారు దీనికి తగిన పరిష్కారం ప్రభుత్వం సమీపానగల చిత్రావతి రిజర్వాయర్ నుండి ఎత్తిపోతల పథకం ద్వారా మూడు నెలల పాటు సాగు నీరు అందించాలని చిల్ల కొం డయ్య పల్లి రైతులు తెలియ జేయడం జరిగింది అలాగే దాడి తోట గ్రామానికి చెందిన చిన్న సుబ్బారెడ్డి పెద్ద సుబ్బా రెడ్డి రమణారెడ్డి వారితో పాటు పదిమంది రైతు లకు ఈ కర్మాగారం నిర్మాణంలో భాగం గా నిలువ ఉంచుతు న్నటువ ంటి మట్టుకుప్ప వల్ల అక్కడ నిర్మా ణం కోసం కాంక్రీట్ లో భాగంగా ఉపయోగించే చిన్న పాటి రాతి కోసం స్టోన్ క్రషర్ల వల్ల వస్తున్న దుమ్ము వల్ల దాటి తోట గ్రామ రైతుల ప్రజలు తమ పంటను అమ్ముకునే సౌకర్యం లేనందున ఆ రైతులు వెంటనే తమ పంటకు న్యాయం చేకూరాలని నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించాలని గత నెల ఫిబ్రవరి 10వ తారీఖున అదాని కంపెనీ వారిని కోరడం ద్వారా మార్చి ఒకటి తారీకు లోపు తగిన న్యాయం చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది కానీ ఆదానీ యాజమాన్యం వారు తగిన న్యాయం చేయకపోవడం వల్ల ఈరోజు దాడి తోట గ్రామం రైతులు మరొకసారి ట్రాక్టర్ వాహనాలు అడ్డుపెట్టి తమ నిరసనను తెలియజేయగా తాడిమర్రి మండలం ఎస్సై కృష్ణవేణి యాదవ్ గారు రైతులకు న్యాయం చేకూరేలా అదానీ యాజ మాన్యం వారితో మాట్లాడి హార్టికల్చర్ వారు నివేదికను అనుసంధానం చేసుకొని నష్టపోయిన రైతులకు తగిన న్యాయం చేస్తామని హామీ ఇవ్వడంతో దాడి తోట గ్రామ రైతులు శాంతించారు. పది రోజుల్లో మాకు న్యాయం జరగకపోతే నిరవధి కంగా పనులు అడ్డుకుంటామని రైతులు తెలిపారు

రైతులతో మాట్లాడుతున్న తాడిమర్రి ఎస్సై కృష్ణ వేణి

అంగరంగవైభవంగా సిద్దేశ్వర స్వామి బ్రహ్మరథోత్సవం

శివనామస్మరణతో మారుమ్రోగిన దేవాలయ ప్రాంగణం

అమరాపురం మార్చి 3 ప్రభాతవార్త

మండల పరిధిలో పవిత్ర పుణ్యక్షేత్రమైన హేమావతి హేంజేరు సిద్దే శ్వర స్వామి బ్రహ్మోత్సవాలలోభాగంగా సోమవారం అంగరంగవై భవ యంగా బ్రహ్మ రథోత్సవ వేడుకలు వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా స్వామివా రిని దేవాలయం నుండి ఊరేగింపుగా తీసుకుని వచ్చి తూగు మంచం లో ప్రతిష్టాపన చేసి అర్చకులు విశేష పూజలు నిర్వహించారు. పురాతన ఆచా రాల ప్రకారం ఆలయ అర్చకులు రథంగా హోమాన్ని రథోత్సవానికి నిర్వ హించి అనంతరం సిద్దేశ్వర స్వామిని మేళ తాళాల మధ్య ఊరేగింపుగా తీసు కుని వచ్చి రంగురంగుల పూలతో అలంకరించిన బ్రహ్మ రథోత్సవంలో ప్రతిష్టాపన చేశారు. అదేవిధంగా దేవదాయ శాఖ ఈ వో బి.నరసింహారాజు, ఉత్సవ కమిటీ చైర్మన్ కరేగౌడ్, సీనియర్ నాయ కులు కుమారస్వామి, జయ కుమార్, రామ చంద్రప్ప,సర్పంచ్ తిప్పే స్వా మి, ,మాజీ ఆలయ కమిటీ చైర్మన్ ప్రకాష్, గోవిందరాజు, మంజు నాథ్, కృష్ణమూర్తి,ఓంకార్ స్వామి,తిప్పజ్జ ,శివకుమార్, తిప్పేస్వామి తదితరు లతో పాటుసిఐ రాజకుమార్ ,ఎస్సై ఇషాక్ బాషా, ఏఎస్ఐ రామాం జనేయులు తదితరులతోపాటు గ్రామ ప్రముఖులను సన్మానం చేశారు. ఈ సందర్భంగా భక్తులు శివనామస్మరణ చేస్తూ రథో త్సవాన్ని పాదుగట్టదాకా లాగారు. భక్తులు అరటి పండ్లు బురుగులను రథానికి విసిరి మొక్కు బడి తీర్చుకు న్నారు. ఈ కార్యక్రమంలో ఎలాంటి అవాం ఛనీయ సంఘటనలు జరగకు ండా మడకశిర సీఐ రాజకుమార్ ఆధ్వర్యంలో ఎస్సైలు ఇషాక్ భాషా ,రాజకుల్లయప్ప, వీరేష్ లు పోలీసులతో గట్టి బందోబస్తు నిర్వహించారు. విచ్చేసిన భక్తులకు దేవాలయంలో అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు

బ్రహ్మరథోత్సవం దృశ్యం

స్వామి వారి ఊరేగింపు దృశ్యం

స్కూలు రహదారిని జెసిబి తో తొలగించిన అనంతపురం కార్పొరేషన్ అధికారులు

అభ్యంతరం వ్యక్తం చేసిన స్కూల్ యజమాని కేఎం షకీల్ షఫీ

అనంతపురం, మార్చి 3, (ప్రభాత వార్త బ్యూరో)

అనంతపురం కార్పొరేషన్ పరిధిలో రాంనగర్ లో ఉన్న క్రిసెంట్ స్కూలు వెనుక భాగంలో ఉన్న రహదారిని, డ్రైనేజీని సోమవారం జెసిబి తో కార్పొరేషన్ అధికారులు తొలగించారు. హైకోర్టు ఆదే శాలను పురస్కరించుకొని మున్సిపల్ కమిషనర్ ఆదేశాల మేరకు ఈ తొలగింపు కార్యక్రమాన్ని పోలీ సు బందోబస్తు తో చేపట్టారు.. ఏ లాంటి నోటీసులు ఇవ్వకుండా పబ్లిక్ పర్ప స్ కోసం, స్కూలు కోసం వినియోగించే రోడ్డును తొలగించడం అన్యాయమని క్రిసెంట్ స్కూలు యజమాన్యం అభ్యంతరం వ్యక్తం చేసింది.. ఈ సందర్భంగా సం ఘటన స్థలంలో అనంతపురంలో ప్రముఖ విద్యా సంస్థ క్రిసెం ట్ స్కూల్ యజమాని కే.ఏం. షకీల్ షఫీ విలేకరులతో మాట్లా డుతూ గత 30 ఏళ్ల నుంచి స్కూలు కోసం వాడుకుంటున్న రోడ్డును అనంతపురం కార్పొరే షన్ అధికారులు ఎలాంటి నోటీసులు లేకుండా తొలగి ంచడం అన్యాయం అన్నారు .పక్కన ప్లాట్ వారు వాళ్లకు ప్రార్థన మంది రము, డ్రైనేజీకి సంబంధించి నష్టపరిహారంగా కుడివైపు రోడ్డును ఇవ్వడం జరిగిందన్నారు.

దానికి గతంలో మున్సిపల్ అధికారులు వారికి అనుకూ లంగా వ్యవహరించి లెఫ్ట్ సైడ్ రోడ్డును బదులు రైట్ సైడ్ రోడ్డులో పో వటానికి అంగీకరించారన్నారు .దానిని ఆధారం చేసుకుని హైకోర్టులో ఆర్డర్ తీసుకొచ్చి ఈరోజు స్కూల్ కోసం ఉపయోగించే పబ్లిక్ పర్పస్ రోడ్డు ను తొలగించారన్నారు. ఎల్లుండి హైకోర్టులో కంటెంట్ ఆర్డర్ కేసు ఉన్నం దున ఎల్లుండి పర్సనల్గా కోర్టుకు హాజరు కావాలని కోర్టు కార్పొరేషన్ అధికా రులను ఆదేశించడం వల్ల కంటెంట్ ఆఫ్ కోర్టు ఆర్డర్ ను తప్పించు కోవడా నికి ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా కార్పొరేషన్ అధికారులు హుటా హు టిన ఇక్కడికి వచ్చి స్కూలుకు ఉన్న రహదారిని తొలగించారన్నారు. ఈ విషయంలో ఒక నెల క్రితం వచ్చిన జడ్జిమెంట్ను అనం తపురం కార్పొరేషన్ అధికారులు పక్కనపెట్టి రాంగోపాల్ సినిమా తరహాలో ఒకే సమస్యను పార్ట్ వన్ పార్ట్ టు పార్ట్ వన్ పార్ట్ టూ గా విభజించారని ఇది సరికాదన్నారు అయినప్పటికీ రోడ్డు తొలగించే విషయంలో అనంతపురం కార్పొరేషన్ అధికా రుల చర్యలకు సహకరించామన్నారు. అయి నప్పటికీ పబ్లిక్ పర్పస్ కింద ఉన్న రోడ్డును తొలగించడం వాళ్లు చేసింది తప్పేనని క్రిసెం ట్ స్కూలు యజమాని కె.ఏం. షకీల్ అభిప్రాయ పడ్డారు ..అనంతపురం కార్పొ రేషన్ అధికారుల వివరణ ఇలా ఉంది.. అనం తపురం నగరపాలక సంస్థ పరిధిలోని రాంనగర్ లో సర్వే నంబర్ 59, ఎల్ పి నంబరు 193/82లో ప్లాట్ నెంబర్ 23, 24 సంబంధించిన యజమానులు వారి స్థలంలో మురికి కాలువ వెళు తున్నందున నష్టపరి హారం ఇవ్వాల ంటూ 2005 సంవత్సరంలో కోర్టును ఆశ్రయి ంచారు. కోర్టులో వాదోప వాదాలు తర్వాత 2024లో ప్లాట్ల యజ మా నులకు అనుకూలంగా తీర్పు వచ్చింది. ఈ తరుణంలో అనం తపురం కార్పొరేషన్ కమిషనర్ ఆదేశాల మేరకు టౌన్ ప్లానింగ్ అధికారులు ఆ ప్లాట్ ల్లో వెళుతున్న కాలువ, రోడ్డును పగలగొట్టడం చేయడమైనదని, దీంతో పట్ట ణ ప్రణాళిక విభాగానికి సంబం ధించి దీర్ఘకాలికంగా కోర్టులో ఉన్న సమస్య పరిష్కారమైందని ఇన్చార్జి ఏసిపి శిరీష తెలిపారు. ఈ కార్యక్రమంలో టౌన్ ప్లానింగ్ సూపర్